నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
2 అక్టోబరు 2016





# బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

# ఛైర్మన్‌తో ముఖాముఖి



**ప్ర: జీఎస్‌టీ అమలైతే దేశమంతటా వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా మెరుగుపడుతుందా? పంపిణీకి అనవైన వాతావరణం ఏర్పడుతుందా? పండించిన పంటకు మెరుగైన ధర అందుకునే అవకాశం రైతన్నలకు దక్కుతుందా? ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న వస్తు సేవల బిల్లు ద్వారా ఎవరికి ఎంతెంత మేలు కలుగుతుంది?**

**-వి. ప్రమోద్‌కుమార్, మణికొండ**

జ: వస్తు సేవల బిల్లు(జీఎస్‌టీ) ఆమోదానికి నోచుకోకుండా చాలాకాలంగా రాజ్యసభలో మగ్గుతోంది. తమిళనాడు మినహా దేశంలోని రాష్ట్రాలన్నీ (కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు సహా) జీఎస్‌టీపట్ల సుముఖత వ్యక్తం చేశాయి. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర సర్కారు భారత్‌లో తయారీ వంటి నిర్మాణాత్మక ఆర్థిక సంస్కరణలకు పురుడుపోస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశమంతటా సరళమైన, సులువైన పన్నుల వ్యవస్థ అత్యవసరం. ఈ క్రమంలో సాధ్యమైనంత సత్వరమే జీఎస్‌టీని పట్టాలకెక్కించాల్సి ఉంది. విభేదాలను పక్కనపెట్టి పాలక, ప్రతిపక్షాలు ఈ విషయంలో దేశశ్రేయస్సు దృష్ట్యా ఒక్క తాటిమీదకు రావాలి. జీఎస్‌టీ అమలైతే దేశమంతటా వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా, పంపిణీకి అనవైన వాతావరణం ఏర్పడుతుంది. పండించిన పంటకు మెరుగైన ధర అందుకునే అవకాశమూ రైతన్నలకు దక్కుతుంది.

వస్తు సేవల సరఫరాను ఏకీకృత పన్నుల వ్యవస్థ కిందకు తీసుకురావడమే జీఎస్‌టీ లక్ష్యం. ఈ క్రమంలో కేంద్రం విధించే పరోక్ష పన్నులయిన ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్‌వే లింగ్ డ్యూటీ, సేవా పన్నులను, రాష్ట్రాల స్థాయిలో విధించే పరోక్ష పన్నులయిన వ్యాట్, విలాస పన్ను, ప్రవేశపన్ను, ఆక్ట్రాయ్ వంటి వాటిని ఒకే ఛత్రం కిందకు తీసుకువచ్చి జీఎస్‌టీని రూపొందించారు. సరఫరా గొలుసులో వివిధ దశల్లో చెల్లించిన పన్నులను మినహాయించి ఎక్కడికక్కడ నికరంగా చెల్లించాల్సిన పన్నును మాత్రమే వసూలు చేస్తారు. ప్రతి దశలోనూ జతపడే అదనపు విలువపై చెల్లించే పన్ను ఇది! దీనివల్ల సర ఫరా గొలుసులో చిట్ట చివరన ఉండే వినియోగదారుడిపై భారం తగ్గుతుంది. రాష్ట్రాల రెవి న్యూ ఆదాయం పై ఎలాంటి ప్రతి కూల ప్రభావం చూపకుండానే దేశ వ్యాప్తంగా ఏకరూప సరళ పన్ను విధానానికి జీఎస్‌టీ తెర తీస్తుంది. ఇదే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన జాతీయ వ్యవసాయ విపణి ద్వారా రైతు లందరికీ అద్భుతమైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

**ప్ర: ఉగ్రవాదులకు అడ్డాగా మారిన పాక్ నిజస్వభావం ప్రపంచానికి తేటతెల్లం అయింది. ఇప్పటికైనా ఇండియా ఉపేక్షించడం ఎంతవరకు సమర్థనీయం. మన మంచితనాన్ని శత్రుదేశాలు పిరికితనంగా భావించకముందే భారత్‌లో నిద్రణమై ఉన్న పౌరుషాగ్నిని చూపించాల్సిన తరుణం ఆసన్నమయింది. మరోసారి పాక్‌కు గట్టిగా బుద్ధిచెప్పాల్సిన సమయం ఇదేనా? కాదా?**

**-ఆర్. రాజకుమారి, వైజాగ్**

జ: ప్రపంచ మానవాళిపై ఉరుముతున్న మృత్యుమేఘం- ఉగ్రవాదం. టెర్రరిజానికి నేటికీ సరైన నిర్వచనం ఇవ్వలేక ఐక్యరాజ్య సమితి కిందుమీదులవుతున్న తరుణంలో కొన్ని ప్రభుత్వాల మద్దతుతోనే అది చాప కింద నీరులా విస్తరిస్తోందన్నది వాస్తవం. ఉగ్రదాడుల నుంచి ఆత్మరక్షణ చేసుకోలేక బలహీన దేశాలు విలవిల్లాడుతున్నాయి. ప్రతిదాడినే మన్నికైన ఆత్మరక్షణ విధానంగా కొన్ని రాజ్యాలు భావిస్తున్నాయి. శాంతి కోసం యుద్ధం అంటూ అమెరికా లాంటివి సొంత అజెండాలతో ఉగ్రవాదంపై పోరు పేరిట వీరంగ మాడుతున్నాయి. 1988లో సీమాంతర ఉగ్రభూతం కోరలు చాచింది మొదలు ఇండియా అనుసరిస్తున్నది ఆత్మరక్షణ విధానాన్నే! భయానక ఉగ్రదాడులు జరిగినప్పు డల్లా దాన్ని పిరికి చర్యగా తూలనాడి, ఇండియాను మోక రిల్లజేయడం ఎవరివల్లా కాదంటూ మేకపోతు గాంభీర్య ప్రకటనలు వెలువరించడం మొక్కుబడిగా మారిన తతంగమే. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు తమ గడ్డపై ఉగ్రదాడుల్ని ఉపేక్షించేది లేదంటూ ప్రతి దాడులు చేస్తుంటే, ఇండియా ఇన్నేళ్లూ ఆత్మరక్షణలో మునిగితేలడం- పాక్ ప్రాపులోని పిశాచగణాలకు అలుసుగా మారింది. ఉగ్రవాదుల అంతుచూడటానికి సరిహద్దులు మీరడానికైనా సిద్ధమని భారతసైన్యం చేసిన సమర సింహనాదం పాకిస్థాన్ గొంతులో పచ్చి వెలక్కాయ కానుంది. ఈ పరిస్థితుల్లో, భారత్‌లో మోహరించిన నిద్రా ణశక్తుల్ని (స్లీపర్ సెల్స్) పాకిస్థాన్ కసిగా ఉసిగొలిపే ప్రమాదం పొంచి ఉంది. సరిహద్దుల్ని కాచుకోవడంతో పాటు, అంతర్గత భద్రతా యంత్రాంగాన్నీ సమర్థంగా కదం తొక్కించినప్పుడే పొరుగు దేశం కుట్రల్ని తిప్పికొట్టగలం. ఉగ్రమూకల ఆనుపానుల్ని పసిగట్టడంలో నూటపాతిక కోట్ల జనావళి నిఘానేత్రాలు విచ్చుకొన్నప్పుడే మేరా భారత్ మహాన్ అని రుజువు చెయ్యగలం!

**ప్ర: తెలుగు భాషకు ప్రాచీన హోదా ఇవ్వడంపై తమిళులకు అంత అక్కసు ఎందుకు? తెలుగు భాషాభివృద్ధి కోసం రెండు రాష్ట్రాల పాలకులు చేయవలసిన తక్షణ కర్తవ్యం ఏమిటి? మన మాతృభాషను పరిరక్షించుకునేందుకు మార్గం ఏమిటి?**

**-ఎం. ప్రభుచారి, హైదరాబాద్**

జ: ఎవరి సొంత భాషపై వారికి అభిమానం ఉండొచ్చు కానీ, ఇతర భాషల పట్ల తమిళులు దురభిమానం చూపడం మానుకోవాలి. తెలుగుభాషకు ప్రాచీన హోదా ఇవ్వడంపై మద్రాసు హైకోర్టులో వేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై విచారించిన కోర్టు, కేంద్ర ప్రభుత్వం తెలుగు, కన్నడ, మలయాళం, ఒరియా భాషలకు ప్రాచీన హోదా కల్పించడంపై తలెత్తిన అభ్యంతరాన్ని కొట్టివేయడం సంతోషకరం. ఆర్.గాంధీ రూపంలో తమిళులు తెలుగు భాషకు దక్కిన ప్రాచీన హోదాకు తలపెట్టన ఆటంకానికి మద్రాసు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిది. ఇప్పటి నుంచైనా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆధునిక అవసరాలకు అనుగుణంగా తెలుగు భాషను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. కర్ణాటకలో ఉన్న తెలుగు అభివృద్ధి పీఠాన్ని చెరి యాభై శాతం నిధుల కేటాయింపు దామాషాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఏర్పాటు చేసేందుకు కేంద్రంపై సదరు పాలకులు ఒత్తిడి తీసుకురావాలి.

**నూకారపు సూర్యప్రకాశరావు**
**ఛైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక**

## మెయిల్ అడ్రస్

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

# లెజెండ్

# జెజె థామ్సన్

## ఎలక్ట్రానిక్స్ యుగ నిర్మాత, నోబెల్ బహుమతి గ్రహీత



**ఇది ఎలక్ట్రానిక్స్ యుగం. ఆ ఎలక్ట్రాన్స్‌ని గుర్తించి ప్రపంచ ఖ్యాతి పొందిన గొప్ప వ్యక్తి సర్ జోసెఫ్ జాన్ థామ్సన్. 1906లో ఆయన విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి లభించింది. అంతేకాదు, ఆయనవద్ద శిక్షణ పొందిన ఎనిమిది మంది విద్యార్థులకు విడివిడిగా నోబెల్ బహుమతులు లభించడం అపూర్వం. ఆయన కుమారుడు జార్జ్ పగెట్ థామ్సన్‌ని కూడా నోబెల్ బహుమతి వరించింది. ఆయన సైన్స్‌లో అష్టదిగ్గజాలను తీర్చిదిద్దిన అఖండ ప్రజ్ఞాశాలి. జె.రాబర్ట్ ఓవెన్‌హామర్, ఓవెన్ రిచర్డ్‌సన్, విలియం హెన్రీబ్రాగ్, నీల్స్‌బోర్ వంటి వారంతా ఆయన విద్యార్థులే.**

ఇంగ్లండులో కేంబ్రిడ్జి యూనివర్శిటీలో ఆయన విద్యార్థులు గురువును మించిన శిష్యులని నిరూపించుకున్నారు. అందరూ కలిసి ఎలక్ట్రానిక్స్ తీర్చిదిద్ది 20వ శతాబ్దాన్ని ఎలక్ట్రానిక్స్ యుగంగా, అణుయుగంగా రూపొందించారు. అందుకే జె.జె.థామ్సన్ ఉపాధ్యాయునిగా అఖండ ప్రజ్ఞాశాలి. తన విజ్ఞానాన్ని అందరికీ పంచి, వారిలో నిబిడీకృతమైన ప్రజ్ఞను వెలికితీసి, వారిని ప్రపంచ ఖ్యాతి పొందిన శాస్త్రజ్ఞులుగా ఆయన తీర్చిదిద్దారు. 'గురువు' అన్న నిర్వచనానికి ప్రతిరూపంగా నిలిచారు. తన జ్ఞానాన్ని అందరికీ పంచిపెట్టారు. 20వ శతాబ్దంలో సైన్స్ క్షేత్రాన్ని తన శిష్యగణంలో సస్యశ్యామలం చేశారు. అంతేకాదు, థామ్సన్ కేంబ్రిడ్జి యూనివర్శిటీలోనే తన జీవితాన్నంతా గడిపి ఎన్నోతరాల విద్యార్థులకు రూపురేఖలు దిద్దారు. విద్యార్థి అంటే ఆయనకు ఎంతో ప్రేమ, ఆప్యాయత. అందరినీ సమానంగా గౌరవించారు, ప్రోత్సహించారు. అలాంటి అసమానవ్యక్తి అయిన జె.జె.థామ్సన్ 1856 డిశంబరు 18న ఇంగ్లండులో మాంఛెస్టర్ లాంక్ షైర్‌లో ఒక టెక్స్‌టయిల్ కుటుంబంలో జన్మించారు. తండ్రి పుస్తకాల షాపు యజమాని. స్కాట్ లాండు నుండి ఆయన తాత ఇంగ్లండుకు వచ్చారు. ఇంగ్లండువారికి స్కాట్‌లాండ్ అంటే కొంచెం చిన్నచూపు. అలాంటి వాతావరణంలో, ఒక చిన్న ప్రైవేటు స్కూలులో చదువుతున్న జె.జె.థామ్సన్ అఖండ ప్రజ్ఞాశాలి అవడం గొప్పతనం. ఈ స్కాట్ 14 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఓవెన్స్ కాలేజీలో చేరాడు. తండ్రి తన కొడుకు ఇంజనీరు కావాలని కలలుగన్నాడు. కాని హటాత్తుగా అతను చనిపోవడంతో అది కలగానే మిగిలిపోయింది. అయితే, నిరాశనిస్పృహలు తెలియని ఈ ప్రజ్ఞా వంతుడు తండ్రి మరణించిన మూడు సంవత్సరాలలోనే ప్రఖ్యాత కేంబ్రిడ్జి యూనివర్శిటీలోని ట్రినిటీ కాలేజీలో అడుగు పెట్టాడు. 1880లో బి.ఏ. లో మేథమేటిక్స్‌లో ఈ మేధో సంపన్న విద్యార్థి తన ప్రజ్ఞతో రెండు విశిష్ట ప్రైజులు పొందాడు. 24 సంవత్సరాల చిన్న వయస్సులోనే కేవెండిష్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ అయ్యాడు. తనకు గణితంలో వున్న అపారపరిజ్ఞానం తో థీరెటికల్ ఫిజిక్స్‌లో బాగా రాణించాడు. అయితే ఫిజిక్స్‌లో సిద్ధాంతీకరిస్తే చాలదు. దానిని ఎక్స్ పరిమెంట్ ద్వారా నిరూపించడం తోడయితేనే తన ప్రతిభను ప్రపంచం గుర్తించగలదని గ్రహించాడు. 1881లో థామ్సన్ వ్రాసిన సైంటిఫిక్ పేపర్, తరువాత ఐన్‌స్టయిన్ సిద్ధాంతానికి మార్గదర్శకమయింది. 24 సంవత్సరాల వయస్సులో వున్న నవయువకుడైన థామ్సన్ తన సిద్ధాంతాన్ని ఫిజిక్స్‌లో ప్రతిపాదిస్తూ వీరర, జుఅవతీస్త్ర రెండూ సమానమని సిద్ధాంతీకరించాడు. ఆ సిద్ధాంత ఆధారంగా ట్రినిటీకాలేజీలో డిగ్రీ పొంది, ప్రఖ్యాత కేవెండిష్ లేబరేటరీలో పరిశోధన ప్రారంభించాడు. అప్పటివరకూ ఆ లేటరేటరీ అధిపతి అయిన లార్డ్ రాలీ రాజీనామా చేస్తూ, ఈ 28 సంవత్సరాల థామ్సన్‌ని లేబరేటరీకు అధిపతిగా నియమించారు. దానితో పెద్దకలకలం బయలుదేరింది. ఇంత చిన్నవాడికి అంత పెద్ద పదవా అని విమర్శలు ప్రారంభం అయ్యాయి. అయితే, అనతికాలంలోనే తన అఖండిపజ్ఞని నిరూపించి ప్రపంచంలోనే అత్యున్నత పరిశోధనాశాలగా థామ్సన్ దానిని తీర్చి దిద్ది కీర్తిపతాకాన్ని ఎగురవేశాడు. అంతేకాదు, అప్పటివరకూ తనకు స్త్రీల శక్తిసామర్థ్యాలపై, అందులోనూ సైన్స్‌లో వారి పాత్రపై అనుమానం వున్న థామ్సన్‌కి తన క్లాసులో ఒక అమ్మాయి వుండటం ఆశ్చర్యం కలిగించింది. నేను చెప్పే సైన్స్ సిద్ధాంతాలు ఈ నవయువతికి అర్థం అవుతాయా అని చిన్నచూపు చూశాడు. అయితే ఆ అమ్మాయి తన అంచనాలు తల్లక్రిందులు చేస్తూ, తన ప్రజ్ఞను సైన్స్‌లో ప్రదర్శించడమే కాక, త్వరలోనే ఆయన జీవిత భాగస్వామి అయింది! వారిద్దరి సంతానమైన కొడుకు నోబెల్ బహు మతి కూడా పొందడం ప్రత్యేకత. ఆమే రోజ్ పగెట్.తన ఫిజిక్స్ సిద్ధాంతాన్ని లేబరేటరీ పరిశోధనల ద్వారా నిరూ పించి 1897లో థామ్సన్ ఎలక్ట్రాన్ పితామహుడు అయ్యాడు. 1906లో ఫిజిక్స్‌లో థామ్ సన్‌కి నోబెల్ బహుమతి లభించింది. 1908లో బ్రిటీష్ మహారాజు అత్యున్నత గౌరవ బిరుదును ప్రదానం చేయడంతో సర్ థామ్సన్ అయ్యాడు. 1912లో 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' కూడా వచ్చింది. 1914లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శి టీలో అనర్గళంగా ఉపన్యాసం యిచ్చాడు. 19 18లో సర్ థామ్సన్ 'మాస్టర్ ఆఫ్ ట్రినిటీ కాలేజ్, కేంబ్రిడ్జి అయ్యాడు. ఆయన తన 83వ ఏట 1940 ఆగస్టు 30న చనిపోయే వరకూ అదే పదవిలో కొనసాగి, తన అఖండ ప్రజ్ఞను ప్రదర్శించాడు. థామ్సన్‌ను వెస్ట్ మిన్‌స్టర్ ఆబీలో ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు, యుగకర్త న్యూటన్ సమాధి దగ్గర లోనే ఖననం చేశాడు.ఎలక్ట్రాన్‌ని కనుగొనడం థామ్సన్ సాధించిన గొప్ప విజయం. దానితో ఎలక్ట్రానిక్స్ యుగం ఆరంభం అయింది. థామ్సన్‌కి ముందే విలియం ప్రౌట్, నార్మన్ లావేయర్ లాంటి సైంటిస్టులు ఆటంలు అనేవి అంతకంటే మౌలికమైన యూనిట్‌లో నుండి వస్తున్నాయని గుర్తించారు. ఆ యూనిట్ హైడ్రోజన్ సైజుదని భావించారు. కాని థామ్సన్ పరిశోధనల ద్వారా కనుగొన్నది ఏమిటంటే ఆటం కంటే మౌలికమైన యూనిట్ ఆటం కంటే వెయ్యి రెట్లు చిన్నది అని, ఆటంలో ఆ సబ్ పార్టికల్‌ని యిప్పుడు ఎలక్ట్రాన్స్ అని పిలుస్తున్నారు. థామ్సన్ కాథోడ్ కిరణాలపై పరిశోధన చేస్తూ ఈ విషయాన్ని 1897 ఏప్రిల్ 30న గుర్తించాడు. హైడ్రోజన్ ఆటం కంటే కాథోడ్ రేస్ 1000 రెట్లు చిన్నవే కాకుండా అవి ఏ రకమైన ఆటం నుండి వచ్చినా, వాటి వీరర ఒక్కటేనని, అవి ఆటంలకు మూలమని గుర్తించాడు.. కాని సైంటిస్టులు వాటిని ఎలక్ట్రాన్ అని పిలువడానికి యిష్టపడ్డారు. 1894లో జార్జి జాన్‌స్టన్ స్టోనీ "ఎలక్ట్రాన్" అనే పదాన్ని ప్రయోగించాడు.

**శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి**

# కొన్ని అపజయాలొచ్చినంత మాత్రాన...

అడగకముందే అందరికీ దొరుకుతోంది...
నేనడిగినా... అడుక్కున్నా కూడా...
ఏదీ అందకుండా పోతోంది...
కష్టపడకుండా ఏదీ రాదని తెలుసు...
కానీ నా కణకణం కాలి బూడిదవుతున్నా...
కన్నీరే మిగిలి...
అవుతున్నా మీ అందరికీ అలుసు...

నేస్తాల్లారా..!!
తప్పు నాది కాదని మీలో తెలిసేది ఎందరికని..??
తప్పులెంచి తలతిప్పుకు పోతారెందుకని..??
అపశకునాలని నాకు అంటగట్టి అంటరానివాడినంటారా..??
అదృష్టహీనుడని నను హేళన చేసి అవమానపరుస్తారా..??
స్నేహం చేయడం, నమ్మకంగా మెలగడమే నా తప్పా..??
నావాళ్ళుగా మిమ్మల్ని భావించడమే నే కొనితెచ్చుకున్న
ముప్పా..??

కొన్ని అపజయాలొచ్చినంత మాత్రాన మనిషి వ్యర్ధమవుతాడా..??
కొన్ని విజయాలతోనే ఈ జగాన్నంత యేలేస్తాడా..??
ఎందుకు మీ మూర్ఖత్వాన్ని ప్రదర్శించి చరిత్ర హీనులవుతారు..??
ఎందుకు మీ అమాయకత్వంతో అందరికీ లోకువ అవుతారు..??
ఈరోజు కాకపోయినా రేపైనా నా ప్రతిభ వెలుగులోకి రాదా..??
పశ్చాత్తాపంతో మీరంతా తలదించుకునే రోజు రాదా..??

– బొడ్డు మహేందర్

## రన్నింగ్ వాయిస్


### పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

### కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.




### వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి.వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

## 'కూని'రాగాలు

భిన్నంగా ఉండడమే ఆధునికం కాదు .. !
మౌనంగా ఉన్నవాడు మేధావి కాడు .. !

గతం వర్తమానంలో ఓ జ్ఞాపకం .. !
మతం జీవనయానంలో ఓ నమ్మకం .. !

హొదా జీవితగమనంలో ఓ మార్పు .. !
మార్పు ఎదిగే క్రమంలో ఓ మెట్టు .. !

కష్టాలలో కన్నీళ్లు వెచ్చగా ఉంటాయి .. !
కన్నీళ్ళ కళ్ళు ఎర్రగా ఉంటాయి .. !

ఉపాధితో సంస్కారం చక్కదిద్దుకోవచ్చు .. !
సంస్కారంతో సమాజాన్ని మార్చవచ్చు ... !

– కూనిరెడ్డి శ్రీనివాస్

### సైలెన్స్...!

'పెళ్లి చూపుల్లో అతనడిగిన ప్రశ్నకు నువ్వేం సమాధానం చెప్పలేదు కదా..! మరి నువ్వెలాగ నచ్చావ్?' ఆశ్చర్యంగా అడిగిందిరాధిక
' అతడు లైబ్రేరియన్' సిగ్గుతో చెప్పింది విమల.

### ఖర్మ..

'మీ కవితలు వింటుంటే మనసులో ఓ ఫీలింగ్ కలుగుతుంది...!'
'ఏమిటో ఆ ఫీలింగ్?'
'ఇంకా ఎందుకు బతికి ఉన్నానా...? అన్న ఫీలింగ్'

### నిర్దోషి..


'నువ్వు రెండు పెళ్లిల్లు చేసుకున్నావని రుజువు కాలేదు. కాబట్టి నిన్ను నిర్దోషిగా విడుదల చేస్తున్నాను. నువ్వు ఇంటికెళ్లొచ్చు' జడ్జి తీర్పిచ్చాడు.
' ఆ ఇద్దరు ఇళ్లలో ఎవరింటికెళ్లాలి' అని అసహనంగా అడిగాడు ముద్దాయి

### తేలికైన మనసు...

'సారీ రాజేష్.. మా వాళ్లు నా పెళ్లి నిశ్చయించారు' అంది బాధగా
'నిజంగానా.. నీమాట విన్నాక నా మనసు తేలికయింది' ఆనందంగా అనేసి నాలిక కర్చుకున్నాడు

ఫన్ చ్ నారు













జ్ఞానం, విజ్ఞానం సంపాదించుకోవాలని అందూ అభిలషించేవారే. అయితే వాటికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారెవ్వరూ లేరు. -జువెనల్




కొంతకాలం క్రితం హీరో రామ్‌చరణ్, అల్లు అర్జున్ అతిధిగా నటించిన ఎవడు చిత్రం ఆర్థికంగా బాగానే విజయం సాధించింది. అయితే ఈ చిత్రానికి మూలకథ స్ఫూర్తి ఫేస్/ఆఫ్ అనే హాలీవుడ్ మూవీ. ఫేస్/ఆఫ్ మూవీ 1997లోని జాన్ వూ, దర్శకత్వం వహించిన, జాన్ ట్రవోల్ట్ మరియు నికోలస్ కేజ్ నటించిన యాక్షన్ జానర్ మూవీ. వీరు ఇద్దరూ రెండు పాత్రలలోనూ, అనగా ఎఫ్.బీ.ఐ ఏజెంట్‌గా మరియు తీవ్రవాదిగా, ఒకరి శరీరాకృతిని మరొకరు ఆవహించియుండునట్టి పరస్పర ప్రమాణం చేసుకొన్న విరోధులుగా నటించారు.




# యాక్షన్ ప్రియులకు విందుచేసే ఫేస్ ఆఫ్

గన్‌పూ మరియు హీరోఇక్ బ్లడ్‌షెడ్ వంటి సృజనాత్మక దిగ్గజాల ఉత్తమ శ్రేణి నటనకు ఉదాహరణగా నిలిచిన ఈ చిత్రంలో ట్రవోల్ట్ మరియు కేజ్‌లు ఇరువురూ, చెరి రెండు పాత్రలను పోషించారు. జాన్ వూకి ప్రతిభకు అద్దం పట్టింది ఈ సెన్సేషనల్ హాలీవుడ్ చిత్రం. ప్రేక్షకుల మరియు విమర్శకుల ప్రశంసలు అందుకొంది. ఓవరాల్‌గా రూ.245 మిలియన్‌లను ప్రపంచ వ్యాప్తంగా ఆర్జించిన ఫేస్/ఆఫ్ ఆర్థికంగా విజయాన్ని సాధించింది.

వివిధ మీడియాలలో మంచి సమీక్షలు అందుకుంది ఫేస్ ఆఫ్ మూవీ. బాక్సాఫీసు వద్ద మంచి లాభాలను అందుకుంది. ఈ చిత్రం ఆర్థికపరమైన మరియు కీలక విజయాన్ని సాధించింది. ట్రావోల్ట్ మరియు నికోలస్ కేజ్‌ల మధ్య సాగే ఇంట్రెస్టింగ్ సన్నివేశాలు హైలెట్‌గా నిలిచాయి. అంతేకాదు వారిద్దరి మధ్య సాగే ఎత్తుకుపైఎత్తులు, భీకర పోరాటాలు, యాక్షన్ సన్నివేశాలు వేటికవే ఉత్కంఠను కలిగిస్తాయి. యాక్షన్ ప్రియులకు షడ్రషోపేత భోజనాన్ని వడ్డించాయని చెప్పవచ్చు.

చికాగో సన్–టైమ్స్ క్రిటిక్ రోగెర్ ఎబెర్ట్ ఫేస్ ఆఫ్ మూవీ గురించి ఇలా వ్యాఖ్యానించాడు... ఇందులో నటించిన భారీ తారాగణం అంతా ఈ మూవీకి తగిన న్యాయం చేశారు. పోరాట సన్నివేశాలు హాలీవుడ్ సినిమాలలోనే హైలెట్‌గా నిలిచాయి. ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలలో ఎవరికి వారు తమ పాత్రలకు వంద శాతం న్యాయం చేయగలిగారు. ఇందుకు వీరికి స్క్రిప్ట్ సమకూర్చిన రచయితలకు ప్రత్యేక అభినందనలు. ఇద్దరి మధ్య తారతమ్యాలు చాలా స్పష్టంగా చూపగలిగారు. ముఖ్యంగా ఒకరిలో ఇంకొకరి క్యారెక్టర్ ప్రవేశపెట్టినప్పుడు... మనం కూడా ఆ పాత్రలోకి అంతే స్పీడ్‌గా కనెక్ట్ అయిపోతాము.

ఇక రోలింగ్ స్టోన్స్ మూవీకి చెందిన పీటర్ ట్రావేర్స్ ఈ మూవీ గురించి మాట్లాడుతూ ఈ మూవీ ఫస్ట్‌లో మరియు లాస్ట్‌లో అర్థం కాకపోయినా ట్రావోల్డ్ మరియు కేజ్‌ల క్యారెక్టర్స్ మలిచిన తీరు ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ విషయంలో దర్శకుడు కృతకృత్యుడయ్యాడు. సన్నివేశాలు జెట్ స్పీడ్‌తో రాకెట్స్‌లా దూసుకుపోయాయి. అందుకే యాక్షన్ ప్రియులు చిరకాలం గుర్తుంచుకుంటారు ఈ మూవీ గురించి. అయితే

కొంత మంది విమర్శకులు చిత్రంలో హింస ఎక్కువగా వున్నది మరియు పోరాట సన్నివేశాలు సుధీర్ఘముగా వున్నాయని భావించారు. శాన్ ఫ్రాన్సిస్కో ఎక్సామినెర్ చెందిన బార్బరా షుల్గాసేర్, ఈ చిత్రాన్ని ఓ పిచ్చి చిత్రంగా పేర్కొని, మంచి దర్శకుడు 6 విధాలలో నుంచి ఉత్తమమైన దానిని ఎన్నుకొని తన చిత్రంలో చూపెడతాడు. కానీ వూ 6 విధాలనూ చూపెట్టారు. వూ చిత్రం చూస్తున్నప్పుడు కళ్ళు మూసుకొని, ప్రతి 6 నిమిషాలకు కళ్లు తెరచినచో, ఆహ్లాదకరమైన చక్కని సాయంత్రాన్ని చూడడానికి ఎంత అవసరమో అంత ఈ చిత్రంలో చూడవచ్చు అని వాదించారు.

ఫేస్/ఆఫ్ , రోటెన్ టొమాటోస్ 56 సమీక్షణలలో 54 మంచి సమీక్షణల ద్వారా 93% ఫ్రెష్ రేటింగ్ ను మరియు మెటాక్రిటిక్ వారి 25 సమీక్షణలలో 82 మార్కులను సాధించినది. ఈ చిత్రం 70వ అకాడెమి అవార్డ్స లో సౌండ్ ఎడిటింగ్ లో అకాడెమి అవార్డుకు ఎంపిక చేయబడి టైటానిక్ చేతిలో పరాజయం పొందినది. ఫేస్/ఆఫ్ ఉత్తమ దర్శకత్వం మరియు రచనకు సాటర్న్ అవార్డ్‌ను, మరియు ఉత్తమ పోరాట సన్నివేశంకు (స్పీడ్ పడవ వెంటపడు) మూవీ అవార్డ్సను మరియు ఉత్తమ ద్వయం ట్రవోల్ట్ మరియు కేజ్‌ల కొరకు పొందినది.



ఫేస్/ఆఫ్ అనే స్పెక్ స్క్రిప్ట్‌ని (బహిరంగంగా విక్రయించు చిత్రానుకరణ) మైక్ వెర్బ్ మరియు మైఖేల్ కల్లెరి వంటి రచయితలు 1990 ఆరంభం నించి వివిధ స్టూడియోలకు అమ్ముటకు ప్రయత్నించారు. ఈ చిత్ర కథానుకరణ పలు స్టూడియోలను, నిర్మాతలను, మరియు అనువాద మార్పులను తీసుకొని, చాలా ఏళ్ళ తరువాత జాన్ వూతో ఒప్పందం కుదిరింది.

మొదట ఈ చిత్రాన్ని ఆర్నోల్డ్ ష్వార్జెగ్గర్ మరియు సిల్వెస్టర్ స్టాల్లోన్ లతో నిర్మిద్దామనుకున్నారు. ప్రధాన పాత్రలలోనూ మరియు భవిష్యత్తులో నిర్మించుటకు యోచించారు. అయితే ఈ జోడీలతో బాటు ఇతర జోడీలలో హర్రిసన్ ఫోర్డ్ మరియు మైఖేల్ దగ్లస్... అదే విధంగా ఆల్ పాసినో మరియు రాబర్ట్ డే నిరో కూడా ఉన్నారు. తదనంతరం చేసిన చిత్రంలో దగ్లస్ నిర్మాతగా (ఎక్సిక్యూటివ్ ప్రొడ్యుసర్) ఉన్నాడు. వైట్ హీట్ (1949) మరియు సెకండ్స్ (1966) ల ప్రభావం ఈ చిత్ర కథాంశం మీద ఉందని వెర్బ్ మరియు కల్లేరి ప్రకటించారు.

జాన్ వూకి దర్శకత్వం చేసే అవకాశం లభించినా అతని గత అమెరికన్ చిత్రాలకు భిన్నంగా పూర్తి సృజనాత్మక నిర్దేశకత్వం చేసే అవకాశం స్టూడియో ఇచ్చినప్పుడే దర్శకత్వం చేయుటకు అంగీకరించాడు. అంతకు ముందు ట్రావోల్టా, వూ యొక్క బ్రోకెన్ యార్రో చిత్రంలో నటించాడు (వూ తదుపరి చిత్రం విండ్ టాకర్స్ లో కేజ్ నటించాడు). జాన్ వూ ఈ చిత్రాన్ని సోదాహరణగా సమర్పించుటకు, ఇద్దరి మధ్య ఘర్షణ, ఆ వ్యక్తుల యొక్క సంబంధీకులలో (ఉదాహరణకు సాషా మరియు ఆడం మరియు ఆర్చర్ యొక్క కుటుంబం) ఎలాంటి మార్పులను తెస్తుందో చూపేందుకు జాన్ వూ చిత్ర కథను సైకాలజీ బేస్డ్ స్టోరీ మీద కేంద్రీకరించాడు.







కాస్టర్ మరియు పొలక్స్ పేర్లు ట్రోయ్ నగరాన్ని కలిగి ఉన్న గ్రీక్ పురాణాలలోని కవలలైన అన్నదమ్ముల పేర్ల నుంచి తీసుకోబడినది. ఆ కథలో ఆర్చర్ మరియు ట్రోయ్‌ల నడుమ ఉన్న ద్వేషం, ట్రోజాన్ యుద్ధంలోని హెక్టర్ మరియు ఆచిల్లెస్ మధ్య జరిగిన పోరుని పోలి ఉంటుంది. కాస్టర్ మరియు పొలక్స్ జెమిని నక్షత్ర రాసిని ఏర్పరచిన అన్నదమ్ములలోని వారు కూడా. అర్చర్ కూడా ఒక నక్షత్ర సముదాయం.

పొలక్స్‌ని ఎరేహ్వాన్ చెరసాల (తీవ్ర వాదులను ఉంచు రహస్య ఖైదు)లో నిర్బంధించారు. బందీలకు వారు దేశంలోని ఏ ప్రాంతం లో ఉన్నారో కూడా తెలియదు. ఎరేహ్వాన్‌ని తిప్పి చూస్తే నో వేర్ (ఇంగ్లీష్ లోనున్న ఈ మాటలు) అని వస్తుంది. సామ్యుల్ బుట్లేర్ యొక్క అల్లెగోరికాల్ నోవెల్ (రూపకాలంకారమైన నవల) పేరు నుంచి ఈ పేరు తిప్పి దాని పేరు తీసుకోబడినది.

నాశనం చేయబడిన మతపరమైన సహజసిద్ధం కాని వాటి చుట్టూ తిరిగే పావురాలను కలిగి ఉన్న చర్చిలో జరిగిన యుద్ధం, 1989లోని జాన్ వూ యొక్క సనాతన చిత్రం ది కిల్లర్‌లోని తుది ముఖాముఖీ పోరుని పోలి ఉంటుంది.

ఫేస్/ఆఫ్ లో 80 మిలియన్ల వ్యయంతో తయారు చేసిన భారీ పోరాట సెట్టింగులలో చాలా సాహసోపేతమైన మారణాయుధాలతో కూడిన యుద్ధ సన్నివేశాలు మరియు పడవలలో ఛేజింగ్ సన్నివేశాలు ఇమిడి ఉన్నాయి. లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ఈ సన్నివేశాలు చిత్రీకరించారు.

1990ల చివరలో నికోలస్ కేజ్ నటిస్తున్న మూడు చిత్రాలలో ఇది ఒకటి కాగా, పారామౌంట్ పిక్చర్స్ మరియు టచ్స్టోన్ పిక్చర్స్, వారి సహనిర్మాణంలో వచ్చిన స్నేక్ ఐస్ (1998) మరియు బ్రింగింగ్ అవుట్ ది డెడ్ (1999) చిత్రాలు అతను నటించిన మిగతా రెండు.

## జాతీయ పురస్కారం అందుకున్న

# తొలి తెలుగు సినిమా సంగీత దర్శకుడు



### నేడు ఓగిరాల వర్ధంతి

**ఓగిరాల రామచంద్రరావు పాతతరం తెలుగు చలనచిత్ర సంగీతదర్శకుడు. వాహిని వారి చిత్రాలెన్నింటికో ఈయన సంగీతం అందించారు. ఓగిరాల తెలుగు చలనచిత్రరంగంలో మొట్టమొదటి నేపథ్యగాయకుడు, ఆయన మళ్ళీ పెళ్ళి (1939) చిత్రంలో వై.వి.రావుకి పాడారు. ఓగిరాల రామచంద్రరావు పేరు తెలిసినవారు తక్కువే ఉండచ్చు, కానీ ఆయన గొప్పతనం తెలిసినవారు ఆయన గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. 1957లో భక్త రామదాసు చిత్ర నిర్మాణ సమయంలో ఫ్లూ జ్వరం బారినపడి జూన్ 17వ తేదీన మరణించారు.**










జాతీయ పురస్కారం అందుకున్న మొట్టమొదటి తెలుగు చిత్రం అయిన పెద్ద మనుషులు (1954)కి ఆయన సంగీత దర్శకుడు. 1939లో విడుదలైన జగదీశ్ పిక్చర్స్ వారి మళ్లీ పెళ్లి సంగీత దర్శకునిగా ఆయనకి మొదటి చిత్రం, ఇదే చిత్రంలో ఓగిరాల ఒక చిన్న పాత్రలో కనిపిస్తారు. ఆ చిత్రంలో బెజవాడ రాజారత్నం పాడిన గోపాలుడే మన గోపాలుడే, చెలి కుంకుమమే పావనమే వంటి పాటలు పేరుపొందాయి. ఇదే చిత్రంలో ఓగిరాల, కాంచనమాలతో కలిసి నా సుందర సురుచిరరూపా అనే పాటని ఆలాపించారు. ఈ పాటను ఆయన వై.వి.రావు గారికి పాడారు. ఈ విధంగా ఆయన తెలుగు చలనచిత్రసీమలో మొట్టమొదటి నేపథ్యగాయకుడు. 1939లో విడుదలైన శ్రీ వేంకటేశ్వర మహత్యంలో ఆయన శివుని వేషం వేశారు. ఆ చిత్రంలో శివుని వేషానికి ముందు వేరే నటుడిని తీసుకున్నారు, కానీ అతని మెడలో పాము వేయగానే ఆ నటుడు భయపడిపోయి ఆ వేషాన్ని వదులుకున్నాడు, దాంతో ఆ చిత్రానికి సంగీతదర్శకుడైన ఓగిరాల ఆ వేషం వేయడానికి ముందుకొచ్చారు.


1940లో విడుదలైన జగదీశ్ పిక్చర్స్ వారి విశ్వమోహినిలో బెజవాడ రాజారత్నం చేత ఓగిరాల పాడించిన పాటలు చాల పేరుపొందాయి. ఈ పూపొదరింటా చాలా ప్రముఖంగా వినిపించగా, భలే ఫేస్ భలే ఫేస్, మేళవింపగదే చెలియా వీణ పాటలు కూడా బాగానే పేరు సంపాదించాయి. 1941లో విడుదలైన ప్రతిభా పిక్చర్స్ వారి మొట్టమొదటి చిత్రం పార్వతీకళ్యాణం ఆయన తదుపరి చిత్రం. గరుడ గర్వభంగం (1943), సీతారామ జననం (1944) ఆయన తదుపరి చిత్రాలు, ఈ రెండూ చిత్రాలు ప్రతిభా పిక్చర్స్ సంస్థ నిర్మించినవే. సీతారామ జననం చిత్రానికి ఓగిరాల, ప్రభల సత్యనారాయణతో కలిసి పని చేశారు. ఈ చిత్రంలో అక్కినేని నాగేశ్వర రావుతో గురు బ్రహ్మ గురు విష్ణు శ్లోకాన్ని పాడించారు. ఆయన తదుపరి చిత్రం వాహినీ వారి స్వర్గసీమ (1945), ఈ చిత్రంలో నాగయ్య, బాలాంత్రపు రజనీ కాంతరావుతో కలిసి పని చేశారు. ఈ చిత్రం పాటలన్నిం టిలో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. సంగీతపరంగా స్వర్గ సీమను విజయవంతం చేయడంలో ఆయన కృషి ఎంతో ఉంది. 1946లో విడుదలైన ప్రతిభా పిక్చర్స్ వారి ముగ్గురు మరాఠీలు సంగీత పరంగా విజయం సాధించింది. అక్కినేని నాగేశ్వ రరావు, టి.జి.కమలాదేవి పాడిన ఛల్ ఛలో వయ్యారీ షికారీ, కన్నాంబ పాడిన సతీ భాగ్యమే భాగ్యము, తీరుగదా ఆశా నేడు మరియు బెజవాడ రాజారత్నం పాడిన జీవనము యమునా జీవనము, రాటము భారతనారీ కవచము తదితర పాటలు బాగా పేరు సంపాదించాయి. ఈ చిత్రంలో ముఖ్యంగా పేర్కోవలసిన పాట జీవనము యమునా జీవనము. ఈ విధంగా చూస్తే బెజవాడ రాజారత్నంకు గాయనిగా పేరు తెచ్చిపెట్టింది ఓగిరాల అని స్పష్టంగా తెలుస్తుంది. ఓగిరాల తదుపరి చిత్రాలు నాగయ్య గారి త్యాగయ్య (1946) మరియు వాహినీ వారి యోగి వేమన (1947). ఈ రెండూ చిత్రాలకు ఆయన నాగయ్య వద్ద సహాయకునిగా పని చేశారు. యోగి వేమనలోని పాటలలో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన తదుపరి చిత్రం రక్షరేఖ (1949)కు హెచ్.ఆర్.పద్మనాభశాస్త్రితో కలిసి పని చేశారు. 1949లో విడుదలైన వాహినీ వారి గుణసుం దరి కథ అప్పట్లో అన్నీ రంగాలలో పెద్ద విజయం సాధించింది. 1950లో విడదలైన పరమానందయ్య శిష్యులు పరాజయం పొందినా పాటలు బాగానే పేరు సంపాదించాయి.


ఆయన తదుపరి చిత్రాలు మాయరంభ (1950), రాజేశ్వరి (1952), కుమారి (1952 రాజేశ్వరి తమిళం), సతీ సక్కుబాయి (1954). మాయరంభ లోని పాటలు, పద్యాలు ఓగిరాలకి బాగా పేరు తెచ్చిపెట్టాయి. ఈ చిత్రంలో నటి అంజలీదేవి చేత ఓగిరాల ఒక బృందగీతం పాడించారు. సతీ సక్కుబాయి చిత్రంలో ఎస్.వరలక్ష్మి పాడిన పాటలు బాగా ఉంటాయి. ఆయన తదుపరి చిత్రం వాహినీ వారి పెద్ద మనుషులు (1954). పెద్ద మనుషులు తరువాత టి.వి.రాజుతో కలిసి శ్రీ గౌరీ మహత్మ్యం చిత్రానికి పని చేశారు. నాగయ్య గారు తీసిన భక్త రామదాసు (1964) ఆయన చివరి చిత్రం. ఈ చిత్రానికి ఓగిరాల నాగయ్య, అశ్వత్థామ, హెచ్.ఆర్.పద్మనాభశాస్త్రితో కలిసి పని చేశారు.

ఓగిరాల సంగీతం అందించిన చిత్రాలలో ముఖ్యంగా పేర్కొనవలసినవి గుణసుందరి కథ (1949) మరియు పెద్ద మనుషులు (1954). ఆ రెండూ వాహిని వారి చిత్రాలు కావడం, ఆ రెండిట్లో అద్దేపల్లి రామారావు ఓగిరాలకు సహాయకునిగా, వాద్యనిర్వాహకునిగా పనిచేయడం విశేషం. మరో విశేషం ఏమిటంటే ఆ రెండూ చిత్రాలకు నిర్మాత మరియు 1905లో సెప్టెంబరు 10న బెజవాడలో ఓగిరాల జనార్ధనశర్మ, సుబ్బమ్మ దంపతులకు జన్మించిన ఓగిరాల రామచంద్రరావు, 1957లో భక్త రామదాసు చిత్ర నిర్మాణ సమయంలో ఫ్లూ జ్వరం బారినపడి జూన్ 17వ తేదీన మరణించారు. ఓగిరాల అంతిమయాత్రలో ఆయనంటే ఎంతో అభిమానమున్న ఘంటసాల సుమారు రెండు మైళ్ళు నడిచారు.

ఓగిరాల భార్య పేరు వరలక్ష్మి. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. కుమారుడి పేరు నరసింహ మూర్తి మరియు కుమార్తె పేరు కల్పకవల్లి. నరసింహ మూర్తి కొన్ని చిత్రాలలో బాలనటునిగా నటించారు. బ్రతుకుతెరువు (1953)లో సూర్యకాంతం కొడుకుగా, దొంగరాముడు (1955)లో చిన్ననాటి రాముడి స్నేహితునిగా, అప్పు చేసి పప్పు కూడు (1959)లో సూర్యకాంతం, రమణారెడ్డి కొడుకుగా నటించారు. అప్పు చేసి పప్పు కూడులో రేలంగి, నరసింహమూర్తి కలిసి పండించిన హాస్యం మరువలేనిది.. ఆయన ఈ మధ్యే కార్పరేషన్ బ్యాంక్‌లో సీనియర్ ఉద్యోగిగా పదవీ విరమణ పొందారు. ఓగిరాలకు జాతకాలు చూసే అలవాటు ఉండేది. ఓగిరాల కొంతమంది ప్రముఖ నటుల జాతకాలు రాసిపెట్టుకున్నట్టు ఆయన కుమార్తె కల్పకవల్లి చెప్పారు. దర్శకుడు కె.వి.రెడ్డి గారే మరియు రెండిట్లో నాయిక శ్రీరంజని జూనియరే.

గుణసుందరి కథ చిత్రం విజయం సాధించడానికి ముఖ్య కారణాలలో ఓగిరాల సంగీతం ఒకటి. పి.లీల, టి.జి. కమలాదేవి, కస్తూరి శివరావు, శాంతకుమారి, మాలతి, ఘంటసాల తదితరులతో ఓగిరాల పాడించిన పాటలు బాగా జనాదరణ పొందాయి. ఈ చిత్రంలో పాటలన్నీ పింగళి నాగేంద్రరావు రాశారు. ఓగిరాల ఈ చిత్రంలో పి.లీల చేత పాడించిన ఒక్క చిటి తాళం వేసెనంటే మరియు నాను సింగారినే మగనా తప్ప మిగతావన్నీ భక్తి పాటలే, వాటిలో శ్రీ తులసి ప్రియ తులసి పాట చాలా కాలం అందరి ఇళ్ళల్లో వినిపించేది, ఆ పాట పాడుతూ ప్రతీ స్త్రీ తులసి మాతను ఆరాధించేది.



## తెలుసుకోండి'లా'

# వారంటీకి గ్యారెంటీ లేదా!


నేను మా మండల అధికారి గారికి సమాచార చట్టం క్రింద గ్రామం యొక్క నక్ష కాపీ పూర్తి వివవరాలతో ఇవ్వమని కోరుతూ రూ॥ 150లు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొని దాదాపు 6 నెలలు అయ్యింది. అయినా అక్కడ నుండి ఎలాంటి సమాచారం రాకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారిగారికి గతంలో ఇచ్చిన కాపీ జిరాక్స్, రుసుము చెల్లించిన రశీదుతో కలిపి సమాచార చట్టం ప్రకారం అప్పీలు చేసుకొన్నాను. అయినా ఇంతవరకు ఎలాంటి సమాచారం రాలేదు. ఇప్పుడు నా కేసు వినియోగదారుల చట్టం క్రింద వర్తిస్తుందా లేదా తెలుపగలరు.

– ఎస్. సుబ్బారావు, పోలవరం, ప॥ గో॥ జిల్లా

మీరు సమాచార చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టడం, దానికి రుసుము చెల్లించడం, దానికి సంబంధించిన రశీదును కూడా మీ దగ్గర ఉంచుకోవడం చాలా ఉపయోగకరం. మీరు ఆ రుసుము చెల్లించడంతో మీకు వినియోగ ఫోరంలో చట్ట ప్రకారం అర్హుడయ్యారు. ఆ రుసుము చెల్లించకపోయి ఉంటే వినియోగదారుల ఫోరం వర్తించేది కాదు. అక్కడ మీరు రెవెన్యూ జిల్లా అధికారిని పార్టీ కింద చేసారు. కనుక మీ కేసు రాష్ట్ర వినియోగదారుల ఫోరంలో వేసుకోవచ్చును. మీకు తప్పక న్యాయం జరుగుతుంది. దానిలో మీకు జరిగిన నష్ట పరిహారం, కోర్టు ఖర్చులు మొదలగునవి వచ్చును. మీకు ఆలస్యం జరిగినందుకు వాళ్లకు జరిమానాతో పాటు శిక్ష కూడ విధించే అవకాశం కూడా ఉన్నది.

★★★

అయ్యా! నేను మా జిల్లాలో ఒక బ్రోకర్ ద్వారా ఒక బిల్డర్ దగ్గర నా యొక్క ఉద్యోగంతో బ్యాంకు లోను తీసుకొని ఒక అపార్ట్‌మెంటులో (2వ ఫ్లోర్‌లో) 1300 చ॥ అడుగుల ఫ్లాట్ కొన్నాను. ఆ ఫ్లాట్‌ను బిల్డర్ నా పేరు మీద రిజిష్టర్ చేసాడు. అప్పుడు బిల్డర్ నాకు టేకు డోర్‌లు, బయట పక్క గ్రిల్స్ పెట్టి, కారు పార్కింగ్‌తో సహ ఇస్తామని రాసి ఇచ్చా డు. ఇప్పుడు ఆ బిల్డర్ బిల్డింగ్ పొజిషన్ ఇచ్చాడు. కానీ, నాసిరకం డోర్‌లు పెట్టి తరువాత గ్రిల్స్ కూడా పెట్టనంటున్నాడు. కారు పార్కింగ్ నాకు సేల్ డీడ్‌లో రాసి అదే వేరే వారికి ఇచ్చాడు. అదేంటి అని అడగగా నాకు నష్టం జరిగింది. కనుక వేరే వారికి ఇచ్చాను అని అంటు న్నాడు. కావున న్యాయపరంగా నేను ఎవరిమీద ఏ విధ మైన చర్య తీసుకొనవలెను. దయచేసి నా సమస్యకు పరి ష్కారం చెప్పగలరు.



– శ్రీధర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా

మీరు బిల్డర్ ద్వారా కొన్నారు కాబట్టి మీకు బిల్డర్ మోసం చేసాడు. మీరు డబ్బు ఇచ్చినప్పుడు విలువైన కర్రతో (టేకు) చేసి ఇస్తానని ఒప్పుకొన్నాడు అని, కారు పార్కింగ్ కూడా ఇస్తామని చెప్పి వేరే వారికి ఇచ్చాడని రాశారు. అతని యొక్క లాభనష్టాలతో మీకు సంబంధం లేదు. కావున ఆ విషయాలన్నీ మీకు సంబంధం లేనివి. మీకు జరిగిన అన్యాయం గురించి మాత్రమే మీకు సంబంధం. కావును మీ ఇద్దరి మధ్యలో క్రయ విక్రయ వ్యవహారాలు జరిగినవి. రెండోది మీకు ఒప్పందాలను అతను నెరవేర్చకుండ మోసం చేసాడు. కావున దానికి మీ సమీప పోలీసు స్టేషన్ లేక కోర్టు ద్వారా గానీ బిల్డర్ పై మోసపూరిత కేసు పెట్టగలరు. అదే విధంగా మీరు జిల్లా వినియోగఫోరంలో కూడా కేసు వేయవచ్చు. మీకు తప్పక న్యాయం జరుగును.

★★★

నేను మా దగ్గర్లోని ఎలక్ట్రికల్ టీవీ షాపు ద్వారా బజాజ్ ఫైనాన్స్‌లోలోనుతో రూ॥ 46,000 ఎల్‌సీడీ టీవీని వాయిదాల పద్ధతిలో కొన్నాను. కొన్నప్పుడు షాపు యజమాని నాకు రెండు సం॥ల వారంటీ కార్డ్ ఇచ్చినాడు. కానీ, ఆ టీవీ నేను కొని ఇంటికి తెచ్చిన 2 నెలలకే పని చేయడం లేదు. వెంటనే షాపు యజమాని దగ్గరకు వెళ్లాను. ఇది మైనర్ ప్రాబ్లం అని చెప్పి రిపేరు చేసి ఇచ్చాడు. అయినా అది వారం రోజులు కూడా నడవలేదు. మళ్లీ అదే షాపుకు తీసుకెళ్లాను. మరల రిపేరు చేసి ఇచ్చాడు. అయినా ఒక నెలకూడా నడవలేదు. దీని మీద నేను బజాజ్ ఫైనాన్స్ వారికి లెటర్ రాశాను. దీని పై వారి నుండి ఎలాంటి స్పందన లేదు. షాపు వాడు ఇది తీసుకొని వేరేది ఇవ్వమంటే ఇవ్వడం లేదు. నేను ఫైనాన్స్ నెల వాయిదాలు ఆపేశాను. ఈ విషయంలో నన్ను ఏమి చెయ్యమంటారు. న్యాయపరిష్కారం చెప్పండి.

– కృపాకర్‌రెడ్డి,నల్గొండజిల్లా

మీరు తీసుకొన్న అప్పు వాయిదాలకు దీనికి సంబంధం లేదు. ఎందుకనగా ప్రతి ఫైనాన్షియర్ మీ దగ్గర ఒక లెటర్ తీసుకొంటాడు. అది ఎలాంటిది అనగా నేను తీసుకొన్న వస్తువు మంచి కండీషన్‌లో ఉన్నది కావున దానిపై ఫైనాన్స్ ఇవ్వగలరు అని. అంటే మీరు తీసుకొన్ని వస్తువు మంచిదని నాడే మీరు ఒప్పుకున్నట్లు. కావున ఫైనాన్స్‌కు, మీరు కొన్న వస్తువుకు ఎలాంటి సంబంధం లేదు మీరు నెలసరి వాయిదాలు తప్పక కట్టవలెను. కావును మీకు డీలర్‌కు, మీకు కంపెనీ తయారు చేసిన యజమానీకి సంబంధం. కావున ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా నీదగ్గర వున్న రశీదు మరియు రిపేరు చేసిన రశీధులు కలిపి మీకు అమ్మిన డీలర్‌పై జిల్లా వినియోగఫోరంలో కేసు వెస్తూ... తయారు చేసిన కంపెనీ యజమానిని కూడా పార్టీ చేసి విలువైన వస్తువు ఇవ్వకుండా నాసిరకం వస్తువులు అమ్మినందుకు, తయారు చేసినందుకు కేసు వేయగలరు. దానియొక్క విలువతో పాటు నష్టపరిహారం, కోర్టు ఖర్చులతో సహ మీకు న్యాయం జరుగును.

## లక్కీ నంబర్

# నా భర్తతో సఖ్యత లేదు

నా పుట్టినతేదీ 10-2-1975. ఎప్పుడూ నాకు ఇంటా, బయటా అన్నీ సమస్యలే. ఏం చేయాలో బోధపడటంలేదు. నన్ను అంతా రమణ అని పిలుస్తారు. ఇంట్లో భార్యతో రోజూ గొడవే. ఆర్థికంగా కూడా బాగా దిగజారిపోయాను. అప్పులకూపంలో మునిగిపోయాను. నాకు మార్గం చూపండి.

**వి. రమణ,చింతలపూడి**

రమణ అనే ఆంగ్ల అక్షరాలలో మొత్తం ఆరు ఉన్నాయి. సంఖ్యాశాస్త్రం ప్రకారం మొత్తం కూడగా 21 సంఖ్య వస్తుంది. రెండు+ఒకటి=మూడు. ఇవి రెండూ బద్ధశత్రువులు. వీటికి ఫ్యామిలీ లైఫ్‌కి దగ్గర సంబంధం ఉన్నది. రేణుక, అమోద లాంటి పేర్లలో కూడా ఇలాంటి నంబర్లే ఉన్నాయి. మీరు మీ పేరును RAMMUNA గా రాయండి. దాని మొత్తం సంఖ్య 23 వస్తుంది. మీ స్టార్ తిరుగుతుంది. స్పెల్లింగ్ పైరకంగా రాసి మామూలుగా రమణ అనే పిలిపించుకోండి. PHONETICS ముఖ్యంకాదు. పేరులో ఉండే స్పెల్లింగ్‌కు OVER RIDING EFFECT ఉన్నది.

మీ లక్కీ నెంబర్ 5, 7, 2.

★★★

నా పేరు సుమతి. నా డేట్ ఆఫ్ బర్త్ 23-3-1954. నాకు వివాహం జరిగినప్పటినుంచి నా భర్తతో సఖ్యతలేదు. నేను గవర్నమెంట్ మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తుంటాను. పదేళ్ల క్రితం మా వారు నానుండి విడిపోయారు. రోజూ డబ్బులు అధికంగా ఖర్చవుతున్నాయి. తర చ ు గా అనారోగ్యానికి గురవుతుంటాను. నా చేత సహాయం పొందినవారే నాకు ద్రోహం చేస్తున్నారు. నమ్మకద్రోహాన్ని తట్టుకోలేకపోతున్నాను.

**సుమతి, విశాఖపట్నం**

సుమతి అనే ఆంగ్ల అక్షరాలలో ఒక ఎ, యు, ఐ ఉన్నాయి. ఈ మూడు ఒవెల్స్‌ని కూడినట్లయితే డెత్ నం బర్ 13 వస్తుంది. దాని ప్రభావం వలన భర్తతో సంబంధం తెగిపోయింది. అధిక ఖర్చు, అనారోగ్యం కూడా దాని ప్రభావమే. మిమ్మల్ని ఎప్పుడూ ఎవరో ఒకరు బాధపెడుతూనే ఉంటారు. ఇదంతా ఆ డెత్ నంబర్ ప్రభావమే. మీకు బాగా తెలిసినవారు...మీ సహాయం పొందినవారే మీకు ద్రోహం తలపెడుతుంటారు. ఇదంతా కూడా ఆ చెడు నంబర్ ప్రభావమే. మీరు ఇక నుండి మీ పేరును SUM-MATTHEEగా రాసుకోండి. దానిని 41 అనే ప్రభావవంతమైన నంబర్‌కింద మార్చడం జరిగింది. మీ లక్కీ నంబర్లు 1, 5. ఈ రకంగా మార్చుకున్నట్ల యితే ఇకనుండి మీరు సంతోషకరమైన జీవితాన్ని అనుభవిస్తారు.

★★★

నా పేరు సుబ్రహ్మణ్యంరెడ్డి, నేను పుట్టినతేదీ 9-5-1966. నేను ఏ వ్యవహారం నడిపినా బెడిసికొడుతుంది. ఊరికే కోపం వస్తుంది. ఎంత సంపాదించినా ఏమీ దాచుకోలేదు. ఎక్కువగా నన్ను ఇతరులు బెదిరిస్తుంటారు. కొందరు సుబ్రమణ్యమ్ అని మరికొందరు సుబ్రహ్మణ్యం రెడ్డి అని పిలుస్తుంటారు. కొందరు రెడ్డి అని పిలుస్తుంటారు.

**పి. సుబ్రహ్మణ్యంరెడ్డి,హైదరాబాద్**

సుబ్రహ్మణ్యం అనే ఆంగ్ల అక్షరాలలో సంఖ్యాశాస్త్రం ప్రకారం 13వ నంబర్ ఉన్నది. సుబ్రమణ్యంరెడ్డి అనే పేరులో 16 అక్షరాలు ఉన్నాయి. ఇది కూడా చెడు ప్రభావం చూపే భయంకరమైన నెంబరే. రెడ్డి అని పిలిచినా అందులోనూ బ్లాస్టింగ్ నంబర్ ఉంది. అందుకని పైన మీరు చెప్పిన వ్యతిరేకతలు మీ పేరులో ఉన్నాయి. మీరు ఇక నుండి మీ పేరులోని ఆంగ్ల అక్షరాలను SUBRAMAN YEMగా మార్చు కుని రాసుకోండి. దానితో అత్యంత ప్రభావంగల 34వ నంబర్ వస్తుంది. సంతకం కూడా అలానే చేయండి.

2, 7 మీ లక్కీ నంబర్లు.

★★★

నా పేరు బిఎస్ మనోహర్‌గౌడ్. 30-10-1985 నా డేట్ ఆఫ్ బర్త్. ఎమ్ఎస్‌సి బియిడి పూర్తిచేశాను. ఉద్యోగం దొరకడంలేదు. చాలా కష్టాల్లో ఉన్నాను. దారిచూపండి. మీ సూచనల ప్రకారం నా పేరులో మార్పులు చేసుకుంటాను.

**బిఎస్ మనోహర్‌గౌడ్, రామాయంపేట**

బిఎస్ మనోహర్‌గౌడ్ అనే పేరులో 12వ నంబర్ ఉంది. దీనిని సంఖ్యాశాస్త్రంలో రివర్స్ నంబర్ అంటారు. ఈ నంబర్ ప్రభావం వలన అంతా నెగెటివ్‌గా ఉంటుంది. అయితే మనోహర్ అనే పేరులో కూడా బ్లాస్టింగ్ నంబర్‌ను సూచించే 16వ నంబర్ ఉంది. ఇది కూడా నెగెటివ్ ప్రభా వంచూపించే అంశమే. అందుకని మీ పేరులోని ఆంగ్లంలో స్పెల్లింగ్‌ను మార్పుచేసుకుంటే మీకు అన్నివిధాలా బాగుం టుంది MAN-NOHHUR గా రాసుకోవాలి. మీ అదృష్ట సంఖ్యలు 9,4. పైన సూచించిన సింగిల్ నెంబర్‌నే జీవితాంతం ఉపయోగించుకోవాలి.


★★★

నా పేరు టి. జాగృతి. నా జీవితంలో ఇప్పటిదాకా అన్నీ కష్టాలే. యాక్సిడెంట్స్ కూడా జరిగాయి. నేనంటే అటు బంధువులలో...అయినవారికీ, స్నేహితులకీ ఎవరికీ పడదు. 6-4-1975 నా డేట్ ఆఫ్ బర్త్.

**జాగృతి, వేమూరు**

జాగృతి అనే మీ పేరులో ఉన్న ఆంగ్ల వొవెల్స్ ప్రకారం 13వ నంబర్ సూచిస్తున్నది. దీనిని డెత్ నంబర్ అంటారు. దీని ప్రభావం వలన పై ఫలితాలను అనుభవిస్తున్నారు. మీ పేరును JHAGRUTHY అని రోజుకు 28 సార్లు 28 రోజులు 5 కోర్సులుగా మీ పేరున రాసుకోండి. 1,9 మీ లక్కీ నంబర్లు. ఇంటిపేరును వాడకుండా ఉంటే మంచిది. పైన సూచించిన విధంగా మీ పేరులోని స్పెల్లింగ్‌ను మార్పు చేసుకుని జీవితాంతం రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మిమ్మల్ని అంతా ఇకనుండి అభిమానిస్తారు.

★★★







అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

# ఓ మహాత్మా.. ఓ మహర్షి

## –నేడు గాంధీ జయంతి




జాతిపిత మహాత్మా గాంధీ జనవరి 30న హత్యకు గురయ్యారు. దేశవిభజన అనంతర పరిణామాల నేపథ్యంలో గాంధీ తీరు రుచించని అతివాదులు ఆయన్ను కాల్చి చంపారు. ఆయన హత్య ఒక్క ఇండియానే కాదు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 1948, జనవరి 30న ఆయన హత్యకు గురయ్యారు. వరుస ఉద్యమాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి కొరకరాని కొయ్యగా మారిన గాంధీ శరీరం మూడంటే మూడు తూటాలకు కుప్పకూలింది.

విభజన జరగకపోతే దేశంలో అంతర్యుద్ధం తప్పదని ముస్లింలీగ్ నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా హెచ్చరించాడు. దీంతో ఇష్టం లేకున్నా గాంధీ విభజనకు అంగీకరించారు. ఆ సమయంలో వేరుపడిన పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం.. రూ.75 కోట్లు ఇవ్వాలి. విభజన సమయంలో రూ.20 కోట్లు ఇచ్చిన భారతదేశం మిగిలిన డబ్బును ఇవ్వడానికి అంగీకరించలేదు. ఇస్తే.. ఆ డబ్బుతో తిరిగి భారత్‌పైనే యుద్ధానికి దిగుతుందన్న భయమే కారణం. అయితే, ఈ డబ్బు ఇవ్వకపోతే అంతకుమించిన నష్టం జరుగుతుందని గాంధీ ఆందోళన చెందారు. అందుకే బాకీ డబ్బులు చెల్లించాలంటూ 1948, జనవరి 13న దీక్షకు దిగారు.

దీంతో డబ్బు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది. పాకిస్తాన్ కోసం గాంధీ దీక్షకు దిగడం దేశంలో చాలామందికి రుచించలేదు. భారత్‌లో విలీనమైన కశ్మీర్‌ను సగం ఆక్రమించుకుని, పాకిస్తాన్‌లో హిందువులు, సిక్కుల ఊచకోతకు పాల్పడుతున్న శత్రుదేశానికి ఆర్థిక సాయం కోసం దీక్షకు దిగడాన్ని కొందరు అతివాదులు ఖండించారు. ఈలోగా నాథూరాం గాడ్సే, నారాయణ్ ఆప్టే నేతృత్వంలో గాంధీ హత్యకు కుట్ర సిద్ధమైంది.

**మీకు తెలుసా?**

1. గాంధీ హత్య ఎఫ్ఐఆర్ ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది.
2. నాథూరాం గాడ్సే, నారాయణ్ ఆప్టే గాంధీని హత్య చేసేందుకు బొంబాయి నుంచి ఢిల్లీకి విమానంలో వచ్చారు.
3. జనవరి 20న బాంబు పేల్చిన మదన్‌లాల్ ధైర్యవంతుడైన కుర్రాడు అని గాంధీ అభివర్ణించాడు.
4. గాడ్సే కాల్చిన తూటాల్లో ఒకటి ఛాతిలోకి దూసుకెళ్లింది. మిగిలిన రెండు పొట్టలోకి చొచ్చుకెళ్లాయి.
5. ఈ కుట్రలో పాల్గొన్న వారంతా ముంబై రాష్ట్రానికి చెందినవారే.
6. గాంధీని చంపడానికి మొత్తం 5 సార్లు హత్యాప్రయత్నాలు జరిగాయి.
7. నాథూరాం గాడ్సే, నారాయణ్ ఆప్టేలను 1949, నవంబరు 15న ఉరితీశారు.

**పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో..!**

తొలిప్రయత్నం విఫలంకావడం, మదన్‌లాల్ పోలీసులకు దొరికిపోవడంతో మిగిలిన వారు పరారయ్యారు. పోలీసుల నిఘా పెరగడంతో ఈసారి పథకం విఫలం కాకూడదని నాథూరం గాడ్సే కాల్పులు జరపాలని నిర్ణయించుకున్నాడు. సరిగ్గా పదిరోజుల అనంతరం 1948, జనవరి 30 సాయంత్రం 5.17 నిమిషాలకు బిర్లా నివాసంలోని ప్రార్థనా సమావేశ మందిరానికి వెళుతుండగా.. ఆయనకు నాథూరాం గాడ్సే ఎదురుపడ్డాడు. గాంధీకి నమస్కరించాడు. ఇప్పటికే ఆలస్యమైందంటూ గాడ్సేను పక్కకు నెట్టేసే ప్రయత్నం చేయబోయింది గాంధీ అనుచరురాలు అభా ఛటోపాధ్యాయ. కానీ ఆమెను పక్కకు నెట్టిన గాడ్సే తన వెంట తెచ్చుకున్న తుపాకీతో మూడుసార్లు పాయింట్‌బ్లాంక్ రేంజ్‌లో కాల్పులు జరిపాడు. దేశ స్వాతంత్ర్యోద్యమానికి నేతృత్వం వహించిన మహానుభావుడు అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే పోలీస్.. పోలీస్! అని అరుస్తూనాథూరాం గాడ్సే లొంగిపోయాడు.

**కుట్ర పన్నింది వీరే:**

> అమెరికాలో నల్లజాతి చైతన్యాన్ని 1960లలో రగుల్కొల్పిన మార్టిన్ లూథర్ కింగ్ నుంచి ఒబామా దాకా ఎందరో ప్రపంచ ప్రసిద్ధ ప్రముఖులు గాంధీ ప్రేరణ ప్రభావాల ఔన్నత్యం గురించి కొనియాడుతూ వస్తున్నారు. భారత్‌లో గాంధీ ఆశయాలు కనుమరుగు కావడమే విషాదకరం... భారత్‌తో అమెరికా సన్నిహిత సంబంధాలకు సానుకూలత వ్యక్తం చేసే ఒబామా బారక్ ఒక భారతీయ పత్రికతో మాట్లాడుతూ భారతీయ అమెరికన్ మిత్రులను అనేకమందిని కలిగిఉండటం తన అదృష్టంగా చెప్పుకున్నారు.

గాంధీ హత్యలో నాథూరం గాడ్సే, నారాయణ్ ఆప్టేతోపాటు మిత్రులు సావర్కర్, విష్ణు కర్కరే, శంకర్ కిష్టయ్య, గోపాల్ గాడ్సే, మదన్‌లాల్ బహ్వా, దిగంబర్ బడ్గే చేతులు కలిపారు. అంతా కలిసి ఎలాగైనా గాంధీని అంతమొందించాలని సిద్ధమయ్యారు. హత్య జరిగిన తరువాత పారిపోకూడదని, తమ ఉద్దేశం అందరికీ తెలియపరిచేలా లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు. జనవరి 20న ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో గాంధీని హత్య చేయాలనుకున్నారు. ముందస్తు పథకం ప్రకారం.. గాంధీ ప్రసంగిస్తున్న వేదిక వెనక వైపు ఉన్న సర్వెంట్ క్వార్టర్స్ నుంచి కాల్పులు జరపాలనుకున్నాడు దిగంబర్ బడ్గే. కానీ, కుదరలేదు. అక్కడ ఉన్న కిటికీ నుంచి గాడ్సే తమ్ముడు గోపాల్ గాడ్సే బాంబు విసురుదామనుకున్నాడు. కానీ, అది మరీ ఎత్తుగా ఉండటంతో అతనికీ సాధ్యపడలేదు. దీంతో వేదిక వద్ద కూర్చున్న మదల్‌లాల్ బాంబు విసిరాడు. కానీ, హత్యాప్రయత్నం విఫలమైంది. మదన్‌లాల్ పోలీసులకు దొరికిపోయాడు.

**గాంధీజీ జీవితంలోని కొన్ని విశేషాలు:**

గాంధీజీ ఐదుసార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. ఒక్కసారైనా పురస్కారం దక్కలేదు. 4 ఖండాల్లోని 12 దేశాల్లో పౌరహక్కుల ఉద్యమాలు కొనసాగడానికి గాంధీజీనే స్ఫూర్తి. గాంధీజీ అంతిమయాత్ర దాదాపు 8 కిలోమీటర్లకు పైగా కొనసాగింది.

గాంధీ మరణాంతరం 21 ఏళ్లకు ఆయన స్మారకార్థం బ్రిటన్ ప్రభుత్వం తపాలా బిళ్ల విడుదల చేసింది. గాంధీజీ రోజుకు దాదాపు 18 కిలోమీటర్లు నడిచేవారు. తన జీవితకాలంలో ఆయన నడిచిన దూరాన్ని లెక్కిస్తే అది భూమండలాన్ని రెండుసార్లు చుట్టి రావడానికి సమానం అవుతుంది. గాంధీజీ దక్షిణాఫ్రికాలో న్యాయవిద్య అభ్యసించేటప్పుడు అక్కడ జరిగిన బోయెర్ యుద్ధంలో పాల్గొన్నారు. సైన్యంలో వైద్య సేవలందించే బృందంలో వలంటీర్‌గా పనిచేశారు. ఆ యుద్ధంలో జరిగిన రక్తపాతాన్ని చూడడంతోనే ఆయన అహింసావాదిగా మారిపోయారు.


మహాత్మాగాంధీ వివిధ దేశాల ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవారు. వీరిలో లియోటాల్‌స్టాయ్, ఐన్‌స్టీన్, హిట్లర్ తదితరులు ఉన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం జాతిని ఉద్దేశించి నెహ్రూ చేసిన మొట్టమొదటి ప్రసంగం సమయంలో గాంధీజీ ఆయన పక్కన లేరు. గాంధీజీ మరణించే సమయంలో ఆయన ధరించిన వస్త్రాలు ఇప్పటికీ మధురైలోని గాంధీ మ్యూజియంలో ఉన్నాయి. వీటిలో గాడ్సే తుపాకీతో కాల్చడంతో రక్తపు మరకలు ఏర్పడిన వస్త్రాలూ ఉన్నాయి. గాంధీజీ తన జీవితాంతం ఏ రాజకీయ ప్రధానమైన పదవినీ స్వీకరించలేదు. కాంగ్రెస్ పార్టీని రద్దుచేయాలనితన మరణానికి ఒక్క రోజు ముందు గాంధీజీ అనుకున్నారు. గాంధీజీ ఎప్పుడూ గుండ్రటి ఫ్రేమున్న కళ్లద్దాలనే ధరించేవారు. ఆయనంటే విపరీతమైన అభిమానమున్న ఆపిల్ సంస్థ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ అచ్చం అలాంటి కళ్లద్దాలనే వాడేవారు. దీనిని గాంధీజీకి తాను ఇచ్చే గౌరవంగా స్టీవ్‌జాబ్స్ భావించేవారు.గాంధీజీ ఇంగ్లిష్ ఉచ్ఛరణ ఐరిష్ యాసను పోలి ఉండేది. తనకు మొట్టమొదట ఆ భాషను నేర్పిన ఉపాధ్యాయుడు ఐరిష్ దేశస్థుడు కావడమే ఇందుకు కారణం. గాంధీజీ పేరు మీద భారత్‌లో 53 ప్రధాన రహదారులకు ఆయన పేరు పెట్టారు. విదేశాల్లో దాదాపు 48 రోడ్లకు ఈ గౌరవం దక్కింది. దక్షిణాఫ్రికాలో మూడు ఫుట్‌బాల్ క్లబ్‌లు ఏర్పడడానికి గాంధీజీయే కారణం. డర్బన్, ప్రిటోరియా, జొహాన్నెస్‌బర్గ్‌లోని ఈ మూడు క్లబ్‌లకు విచిత్రంగా ఒకే పేరును గాంధీజీ సూచించారు. అదే పాసివ్ రెసిస్టర్స్ సాకర్ క్లబ్.

**ఒబామా మెచ్చిన గాంధీజీ:**

అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రప్రథమ నల్లజాతి అధ్యక్షుడిగా చరిత్ర తిరగరాసిన ఒబామా బారక్ తనకు నిలువెల్ల ప్రేరణ ఇచ్చిన మేటి వ్యక్తి మహాత్మా గాంధీయేనని పేర్కొన్నారు. జీవితానికి సంబంధించిన వాస్తవ సందేశం గురించి మహాత్మాగాంధీ తనకు ఎప్పుడూ గుర్తు చేస్తూ ఉంటారని ఒబామా చెప్పారు. ప్రపంచ శాంతి దూత అయిన మహాత్మాగాంధీ పట్ల చెక్కుచెదరని ప్రేమ భావాన్ని హృదయంలో నిలుపుకునేందుకోసం తన సెనేట్ ఆఫీసులో మహాత్ముడి నిలువెత్తు చిత్రపటాన్ని ఒబామా అలంకరించుకున్నారు.

**విదేశీయుల ప్రేరణ..**

అమెరికాలో నల్లజాతి చైతన్యాన్ని 1960లలో రగుల్కొల్పిన మార్టిన్ లూథర్ కింగ్ నుంచి ఒబామా దాకా ఎందరో ప్రపంచ ప్రసిద్ధ ప్రముఖులు గాంధీ ప్రేరణ ప్రభావాల ఔన్నత్యం గురించి కొనియాడుతూ వస్తున్నారు. భారత్‌లో గాంధీ ఆశయాలు కనుమరుగు కావడమే విషాదకరం... భారత్‌తో అమెరికా సన్నిహిత సంబంధాలకు సానుకూలత వ్యక్తం చేసే ఒబామా బారక్ ఒక భారతీయ పత్రికతో మాట్లాడుతూ భారతీయ అమెరికన్ మిత్రులను అనేకమందిని కలిగిఉండటం తన



అదృష్టంగా చెప్పుకున్నారు. భారత్‌లో గ్రామీణాభివృద్ధి పనిలో తన తల్లి పనిచేసిన జ్ఞాపకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. సాటిలేని సహన శక్తి, చెక్కుచెదరని స్ఫూర్తిలకు ఉదాహరణగా నిలబడిన గాంధీ, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసేలా ప్రభావితం చేయడమే కాక, భారతజాతిని వలసవాద పాలన నుంచి విముక్తి చేసిన మహత్తర విప్లవాన్ని ప్రజ్వలింపజేశారని అమెరికా అధ్యక్షుడు ఒబామా పేర్కొన్నారు. గాంధీ ప్రాధాన్యత విశ్వవ్యాప్తమైనదని ఒబామా కొనియాడారు. ఆయన స్ఫూర్తి, ప్రేరణలతో ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రజలు ప్రభావితులయ్యారని చెప్పారు. శతాబ్దికాలం పైగా అణచివేతకు పాల్పడిన వ్యవస్థను పరమ శాంతియుతంగా కూల్చివేయడంలో గాంధీజీ సాధించిన విజయం ఒక తరం యువ అమెరికన్లను ప్రభావితం చేసిందని ఒబామా ప్రశంసించారు.

చివరకు దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతను నిర్మూలించడంలో, తూర్పు యూరప్‌లో విప్లవాలు చెలరేగడంలో కూడా గాంధీజీ ఆలోచన పాత్ర ఉందని ఒబామా బారక్ చెప్పారు. అక్టోబర్ 2న గాంధీజీ జన్మదినం సందర్భంగా ఒబామా ఓ భారతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమకాలీన సమాజంపై గాంధీజీ ప్రభావం గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు.

# బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం



**తిరుమల కొండపై వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 3 నుంచి 11 వరకూ జరుగనున్నాయి. 3న ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 11న జరిగే స్వామివారి స్నపన తిరుమంజన, చక్రస్నానం, ధ్వజావరోహణంలతో ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యే తొలి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుమలకు విచ్చేసి శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కాగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో టీటీడీ అధికార యంత్రాంగం నిమగ్నమైంది.**

ఏటా తిరుమల వేంకటేశుని వార్షిక బ్రహ్మోత్సవాలు 9 రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతుంటాయి. సుమారు 10 లక్షల మందికి పైగా భక్తులు ఉత్సవాలకు హాజరై స్వామి వారిని దర్శిస్తుంటారు. ఆంధ్ర, తమిళ నాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి కూడా భక్తులు ఉత్సవాలకు హాజరవుతుంటారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించి విజయవంతం చేయాలని టీటీడీ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈనెల 27న కోయిల్ అళ్వార్ తిరుమంజన సేవ, అక్టోబరు 2న అంకురార్పణలతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. 3 నుంచి శ్రీవారికి వాహన సేవలు ప్రారంభమవుతాయి. 3న ఉదయం 6.15 గంటలకు ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేషవాహనం సేవలుంటాయి. అదే విధంగా 4న చిన్న శేషవాహనం, హంస వాహనం, 5న సింహ వాహనం, ముత్యపుపందిరి వాహన సేవలు, 6న కల్పవక్ష, సర్వ భూపాల వాహనాలు,7న మోహినీ అవ తారం, అదే రోజు రాత్ర గరుడ వాహనం, 8న హనుమంత, గజవాహన సేవలు, 9న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనసేవలు ఉంటాయి. 10న ఉదయం 7 గంటలకు కనుల విందుగా రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి అశ్వవాహనంపై శ్రీ వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉత్సవాల్లో చివరి రోజైన అక్టోబరు 11న ఉదయం 69 గంటల మధ్య స్వామి వారి స్నపన తిరుమంజనం, చక్ర స్నానం కార్య క్రమాలు పూర్తవుతాయి. రాత్రి 9 గంటలకు ధ్వజావరోహ ణంతో స్వామివారి సేవలు ముగుస్తాయి.





**చతుర్ముఖ బ్రహ్మచే మొదలైన బ్రహ్మోత్సవం:**
వేంకటేశ్వరునికి తిరుమల క్షేత్రంలో చతుర్ముఖ బ్రహ్మ మొదటిసారిగా ఈ ఉత్సవాలను నిర్వహించడం వల్ల బ్రహ్మోత్సవం అన్న పేరు వచ్చింది. కలియుగంలో భక్తుల్ని రక్షించే నిమిత్తం వైకుంఠం నుండి దిగి భూలోకంలోని వేంకటాద్రిపై ఉన్న ఆనంద నిలయంలోకి శ్రీ మహావిష్ణువు ప్రవేశించగా, ఆ మహత్తర ఘట్టాన్ని స్మరించుకునే నిమిత్తం బ్రహ్మదేవుడు సత్యలోకం నుండి దిగి వచ్చి తొమ్మిది రోజుల పాటు స్వామివారికి కైంకర్యాన్ని నిర్వహించాడు. అదే బ్రహ్మోత్సవం అన్న పేరుతో ప్రసిద్ధమైంది. ఎప్పటిలానే ఈ ఏడాది అక్టోబర్ రెండు నుంచి అంకురార్పణ కార్యక్రమం నుంచి 11వ తేదీన జరిగే పల్లకి ఉత్సవంతో ముగుస్తుంది.

**బ్రహ్మ దేవుడే నిర్వహించిన వైనం:**
తిరుమలేశుని ఆలయంలో నిత్యకళ్యాణం-పచ్చతోరణమే బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. స్వామివారికి తొలిసారిగా ఈ బ్రహ్మోత్సవాన్ని సృష్టికర్త అయిన బ్రహ్మ దేవుడే జరిపించినట్లు భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది. బ్రహ్మదేవుడు స్వయంగా ఆరంభించిన ఉత్సవాలు కావటంతో, ఇవి 'బ్రహ్మోత్సవాలు' అయ్యాయని అం టారు. మరో వ్యాఖ్యానం ప్రకారమైతే- నవాహ్నిక దీక్షతో, నవబ్రహ్మలు తొమ్మిది రోజులు జరిపించే ఉత్సవాలు కాబట్టి ఇవి 'బ్రహ్మోత్సవాలు'. అసలీ ఉత్సవాలకూ బ్రహ్మ దేవుడికీ సంబంధంలేదనీ తిరుమలలో జరిగే మిగిలిన ఉత్సవాలతో పోలిస్తే, ఇవి చాలా పెద్దయెత్తున జరిగేవి కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటారనీ ఇంకొందరి భావన. ఈ ఉత్సవాలన్నీ పరబ్రహ్మస్వరూపుడైన శ్రీవారికి చేసే గొప్ప ఉత్సవాలు కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటున్నారని మరికొందరి భావన.

బ్రహ్మ + ఉత్సవం అనే రెండు పదాలను గుణసంధి ద్వారా సంధానం చేస్తే బ్రహ్మోత్సవ అన్న పదం ఏర్పడింది. అఘటనఘటనా సమర్థుడైన ఆ పరబ్రహ్మ అనంత గుణాలను లేశమాత్రంగానైనా వివరించే ఉత్సవమే బ్రహ్మోత్సవం. ఈ బ్రహ్మోత్సవ పదాన్ని వివిధ విభక్తులను వాడి వివిధాలైన అర్థాలను సాధించవచ్చు.

1. బ్రహ్మ గురించి జరుగు ఉత్సవము బ్రహ్మోత్సవము (ద్వితీయా విభక్తి
2. బ్రహ్మ చేత జరుగు ఉత్సవము బ్రహ్మోత్సవము (తృతీయా)
3. బ్రహ్మ కొరకు జరుగు ఉత్సవము బ్రహ్మోత్సవము (చతుర్థీ)
4. బ్రహ్మ వలన జరుగు ఉత్సవము బ్రహ్మోత్సవము (పంచమీ)
5. బ్రహ్మ యొక్క ఉత్సవము బ్రహ్మోత్సవము (షష్ఠీ)
6. బ్రహ్మ నందు జరుగు ఉత్సవము బ్రహ్మోత్సవము (సప్తమీ)

పరమాత్ముని బొజ్జలో ఇమిడిన ఈ బ్రహ్మాండంలో అతని సంకల్పం వలన అతనికై అతని కుమారుని చేత జరపబడుతున్న ఈ బ్రహ్మోత్సవం మహత్తరమైనది.

**పురాణాలు, ఇతర సాహిత్యంలో బ్రహ్మోత్సవాలు:**
పద్దెనిమిది పురాణాల్లో పన్నెండు పురాణాల్లో వేంకటేశ్వర మహాత్మ్యం వర్ణించబడింది.
పద్మ పురాణంలో కన్యామాసం, శ్రవణ నక్షత్రంలో వేంకటాద్రి మీద నారాయణుడు వెలసినట్టు ఉల్లేఖన ఉంది.
వరాహ పురాణంలో బ్రహ్మోత్సవాల యొక్క ప్రస్తావన కనబడుతుంది. ఆ తర్వాత అనేక ప్రాచీన కావ్యాలలోనూ, భక్తులు చేసిన స్తోత్రాలలోనూ బ్రహ్మోత్సవాల ఉల్లేఖనలు ఉన్నాయి.

**చరిత్రలో బ్రహ్మోత్సవం:** తిరుమల బ్రహ్మోత్సవాల గురించి అందుబాటులో ఉన్న అత్యంత ప్రాచీన శాసనం 10వ శతాబ్దంకు చెందినది. పల్లవ రాణి సమవాయ్ భోగా శ్రీనివాసుని విగ్రహాన్ని దేవాయలయానికి సమర్పించి సంవత్సరానికి రెండు బ్రహ్మోత్సవాలు జరపించాలని కోరినట్టుగా దాఖలాలు ఉన్నాయి. చోళ, గండగోపాల, యాదవరాయ, శంభువరియన్ మొదలైన రాజవంశాలు బ్రహ్మోత్సవాలకు విరివిగా దానాలు చేసినట్టు శాసనాలు దొరికాయి.

**శద్ధా బ్రహ్మోత్సవాలు**

ఎవరైనా భక్తుడు, తగినంత ధనాన్ని దేవస్థానంలో, దైవసన్నిధిలో సమర్పించి, భక్తిశ్రద్ధలతో జరిపించుకొనేది 'శ్రద్ధా బ్రహ్మోత్సవం'. శ్రీవారి ఆలయంలో ఇలాంటి శ్రద్ధా బ్రహ్మోత్సవాలను 'ఆర్జిత బ్రహ్మోత్సవాలు'గా పేర్కొంటున్నారు.

**ఒకరోజు బ్రహ్మోత్సవం**
రథసప్తమి రోజు స్వామిని సప్తవాహనాలలో ఊరేగిస్తారు. అందువల్ల దీనిని ఒకరోజు బ్రహ్మోత్సవమని చెబుతారు. సూర్యప్రభ వాహనంతో ప్రారంభించి, చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనంలో స్వామిని ఊరేగిస్తారు. చక్రస్నానానంతరం కల్పవృాఎక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిస్తారు. సప్తాశ్వాల, సప్తమి నాటి, సప్తవారాల సంకేతంగా సూర్యుడు వుట్టినప్పుడు ఈ ఉత్సవం జరుగుతుంది.

**వాహనాలు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత:**

**1. పెద్ద - చిన్న శేష వాహనం:**
శేష అంటే మిగిలినది అని అర్థం. కర్మశేషం వల్లనే ఆత్మ అనేక జన్మలు ఎత్తుతుంది. ఆదిశేషుడు రామావతారంలో తమ్ముడిగాను (లక్ష్మణుడు), కృష్ణావతారంలో అన్నగాను (బలరాముడు) అవతరించాడు. జీవి కూడా ఒకోసారి భక్తితోను, మరికొన్ని సార్లు విస్మృతితోను భగవంతుణ్ణి కొలుస్తాడు. ఈ హెచ్చుతగ్గుల శేషం పోయి నిశ్శేషమైన, అమలిన భక్తిని పొందిననాడే ముక్తి అని శేషవాహనం చెబుతోంది.

**2. హంస వాహనం:**
హంస పాలను, నీళ్ళను వేరు చేయగల శక్తి కలిగినదని చెబుతారు. అదే రకంగా మంచి చెడ్డలను వేరు చేయగల శక్తి ఉన్నవాడే యోగి. అందుకే సన్యాసాన్ని పరమహంస పరివ్రాజకత్వం అని పేర్కొన్నారు. హంస తన వయ్యారి నడకతో అనేక సూక్ష్మజీవుల్ని చంపుతుంది. ఆ విధంగా హింసించే గుణాన్ని కూడా హంస అంటారు. జీవి కూడా తన జీవిక కోసం ఇతర జీవుల్ని హింసిస్తూ ఉంటుంది. ఈ అనవసర హింసా గుణాన్ని విడనాడాలని హంస వాహనం సూచిస్తోంది. నారాయణుడిని కూడా హంస అన్న పేరుతో పిలుస్తారు. తన జ్ఞానోపదేశం ద్వారా సంసార దుఃఖాల్ని నాశనం చేస్తాడు గనుక భగవంతుణ్ణి హంస అని పిలిచారు. జ్ఞానము విద్య వల్లనే లభిస్తుందని చెప్పడానికి శ్రీనివాసుడు సరస్వతీ అలంకారంలో అలరిస్తాడు.

**3. సింహ వాహనం:**
హింసించే జీవిని సింహం అన్నారు. ఓ విచిత్రమైన అలవాటు కలిగిన మృాఎగం సింహం. అది కొంతదూరం నడిచాక వెనుదిరిగి వచ్చిన దారిని చూసుకొంటుంది. దీన్నే సింహావలోకనం అంటారు. జీవి కూడా తను నడిచి సాగుతున్న జీవనమార్గాన్ని ఎప్పటికప్పుడూ సరిచూసుకోవాలన్న సందేశం సింహ వాహనంలో ఇమిడివుంది.
నారాయణుడు నరసింహావతారాన్ని ప్రహ్లాదుడి కోసం ధరించాడు.

**శాంతి బ్రహ్మోత్సవం**

కరవు, కాటకాలు, భయాలు, ప్రమాదాలు, వ్యాధులు, గ్రహపీడల నివారణ కోసం ప్రత్యేకంగా జరిపించేవి 'శాంతి బ్రహ్మోత్సవాలు'. ఇలాంటి శాంతి బ్రహ్మోత్సవాలను గత చరిత్రకాలంలో చాలామంది ప్రభువులు, దేశ, ప్రాంత, జనహితార్థం అయిదు రోజులపాటు నిర్వహించిన దాఖలాలు అనేకంగా ఉన్నాయి.

**4. ముత్యాల పందిరి:**
ముత్యం (శుక్తి) స్వచ్ఛతకు, రాజసానికి ప్రతీక. ముత్యాలు సముద్రం అడుగులో దొరుకుతుంది. అలానే తత్వరహస్యాలనే ముత్యాలను సంసారమనే సముద్రంలోనే ఏరుకోవాలి జీవులు.

**5. కల్పవృక్ష వాహనం:** కోరిన కోర్కెలను తీర్చే దేవతా వృాఎక్షాన్ని కల్పవృాఎక్షం అని పేర్కొన్నారు. ఐతే ఈ చెట్టు మోక్షాన్ని ఇవ్వలేదు. కానీ వేంకటేశ్వర స్వామి అన్ని కోర్కెలతో బాటూ మోక్షాన్ని కూడా ఇస్తాడు.

**6. సర్వ భూపాల వాహనం:** భూమిని పాలించే రాజును భూపాల అంటారు. ఐతే వారికి ఆ భూమిని ప్రసాదించిన వాడు వరాహ స్వామి. అతడే వేంకటేశుడు. కనుక సర్వ భూపాలురకూ పాలకుడు అతడే. న విష్ణుః పృథ్వీపతి అని ఇందుకే అంటారు. రామ, కృాఎష్ణావతారాల్లో ప్రజారంజకమైన, సర్వలోక క్షేమకరమైన పాలనా విధానాలను ప్రదర్శించి నేటి పాలకులకు ఆదర్శవంతుడై నిలచాడు ఆ పరంధాముడు.

**7. మోహిని అవతారం:** దేవతలకు, దానవులకు అమృతాన్ని పంచిన రూపం. పరమ శివుడిని కూడా మోహంలోకి లాగివేసిన లావణ్య రూపం. మోహాన్ని జయిస్తే మోక్షమనే అమృాఎతం దొరుకుతుందని మోహినీ రూపంలోని సందేశ విశేషం.

**8. గరుడ వాహనం:** గరుత్ అంటే ప్రయాణించేవాడని అర్థం. అందువల్లనే గరుత్మంతుడు నారాయణుని వాహనమయ్యాడు. గరుడుడు తన రెండు రెక్కల్నీ విదిలిస్తే వేదనాదం వుడుతుంది. అందుకనే అతన్ని సుపర్ణ అని పిలిచింది వేదం. గీతలో వైనతేయశ్చ పక్షిణాం అని చెబుతూ గరుత్మంతునిలో తన విభూతి రూపం ఉందని పేర్కొన్నాడు కృష్ణుడు.

**9. హనుమంత వాహనం:** హను అంటే జ్ఞానం అని అర్థం. ధనం ఉన్నవాడు ధనవంతుడైనట్టు, గుణం ఉన్నవాడు గుణవంతుడైనట్టు విశేష జ్ఞానమున్నవాడు హనుమంతుడు. రామావతారంలో హనుమగా, కృాఎష్ణావతారంలో భీమునిగా సేవ చేసిన హనుమంతుడు భావి బ్రహ్మగా కీర్తించబడ్డాడు. దాసభావంలో ఉన్న గొప్పదనం ఒక సుందరకాండమని చెప్పడమే హనుమ వాహనపు ఉద్దేశం.


**10. గజ వాహనం:** గజ అంటే మదం అని అర్థం. మదించిన ఏనుగు చాలా ప్రమాదకరం. ఏనుగు నీళ్ళలో స్నానం చేసినా వెంటనే మట్టిని మీద చల్లుకుంటుంది. ఆ విధంగా వ్యర్థప్రయత్నం చేయడాన్ని గజస్నానం అన్న పోలికతో చెబుతారు. అలాగాక మదాన్ని దమనం జేసి, వ్యర్థప్రయత్నాలకు స్వస్తి జెప్పి ముముక్షుత్వం వైపుకు దృష్టి పెట్టాలని గజవాహనం చెబుతోంది.

**11. సూర్యప్రభ వాహనం:** లోకంలో కర్మల్ని ప్రేరేపించడం వల్ల సూర్య అని పిలువబడుతున్నాడు. జీవి చేసే కర్మలు అతని లోపల ఒదగివుండే సాక్షి చేసే విశ్లేషణలకు లోనవుతూ ఉంటాయి. సాక్షి అనుమతి పొందినవి సత్కర్మలు, పొందలేనివి దుష్కర్మలు. ఈ సాక్షి ఎవరో కాదు సాక్షాత్తు భగవంతుని దివ్యరూపమే. ఆ అవ్యక్త రూపానికి ప్రత్యక్ష రూపమే కర్మసాక్షి ఐన సూర్యభగవానుడు. ఒకటే గుర్రం, ఒక్క చక్రం, వికలాంగుడైన సారథి ఇన్ని అడ్డంకులు ఉన్నా ఒక్కరోజు కూడా తన ప్రయాణాన్ని ఆపని వాడు.
సూర్యనారాయణ అన్న పేరుతో పిలువబడేది శ్రీమన్నారాయణుడే. రాముడిగా సూర్యవంశంలో ప్రభవించాడు.

**చక్రస్నానం:** తృప్తిని కలిగించేదాన్ని చక్ర అని అంటారు. శ్రీమన్నారాయణుడు అనేకమంది రాక్షసుల్ని చంపి దేవతలకు తృాఎప్తి కలిగించింది ఈ చక్రాయుధంతోనే. మానవదేహంలో ఆరుచక్రాలు ఉన్నాయి. చక్రం మనస్తత్వానికి ప్రతీక. గద బుద్ధి తత్వానికి ప్రతీక.
ఈ విధంగా తొమ్మిది రోజులలో పదునాల్గు వాహనాలపై విహరిస్తూ అనేక రీతులలో జ్ఞానబోధను, హితోపదేశాన్ని, మనోవిజ్ఞానాన్ని పంచుతాడు మన కలియుగ పత్యక్షదైవం. ఇలా అనుసంధాన దృష్టితో బ్రహ్మోత్సవాలను వీక్షించేవారికి యంతరంగముననుండే అరచేతి దైవము ఆ శ్రీనివాసుడు. మరే దైవమూ ఈ భువిపై ఇంతటి వైభవంతో, మరింతటి విజ్ఞానాన్ని పంచడం లేదు గనుకనే వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి అన్న పెను కీర్తికి పేరయ్యాడు.

**12. చంద్రప్రభ వాహనం:** ఆహ్లాదాన్ని ఇచ్చేవాడు గనుక చంద్ర అని పిలిచారు. కృష్ణుడు చంద్రవంశంలో ప్రభవించాడు. కానీ సూర్యవంశంలో పుట్టిన రాముణ్ణి రామచంద్ర అని పిలుస్తారు. జ్యోతిష్యంలో చంద్రుడు మనస్సును సూచిస్తాడు.


**13. రథోత్సవం:** రథ అంటే విహరించేది (వాహనం) అని అర్థం. మానవ దేహాన్ని కూడా రథమని పిలుస్తారు. (శరీరం రథినం విద్ధి) రథంలో ఉన్న కేశవుణ్ణి చూస్తే పునర్జన్మ ఉండదు.

















# వింతలు- విడ్డూరాలు

## ఎండాకాలంలో!



ఈఫిల్ టవర్ వేసవిలో 6 అంగుళాలు ఎక్కువ వ్యాకోచం చెందుతుంది!



ఈఫిల్‌టవర్ పైకెళ్లడానికి మొత్తం 1,792 మెట్లు ఎక్కాలి.



ఏనుగులు ఒక రోజులో 32 కిలోమీటర్లు ఈదగలవు.



అయిదువందల ఏళ్ళు బతికి తర్వాత అగ్నికి ఆహుతై మళ్ళీ అదే చితాభస్మం నుంచి పక్షి పునర్జన్మనిస్తుందని ఈజిప్ట్ వాసుల భావన. నిజానికి ఇలాంటి పక్షి ఏదీ లేదు. అది కేవలం కల్పితమే.



★ రాగి, ఇనుము, బాక్సైట్... ఇలా ఇప్పటివరకూ గుర్తించిన ఖనిజాలు 4000 పైమాటే. వాటిలో అత్యంత ప్రధానమైనవి రెండొందలే.

(C)/dr.seshagirirao



ఏనుగు రోజులో కేవలం రెండుగంటలే నిద్రపోతుంది

## కథ

గతవారం తరువాయి

నెరవేరందే నేనెవ్వరికి దొరకకూడదని... మాటునే వున్నాను. ఈసారి ఆకాశం ఎర్రబడలేదు... పిడుగులు రాల్చడానికి, తీగ మెరుపుల్ని పోగుచేసుకోవడం కోసం మబ్బుల్ని కూడదీసుకుంది. సరిగ్గా అప్పుడే...

పగలంతా సెగలు కక్కీకక్కీ అలసిపోయిన సూర్యుడు పడమటి దిక్కును ఎర్రగా మారుస్తూనే అస్తమించాడు. అనుకున్నట్టుగానే రవి చెరువుగట్టుపై తచ్చాడుతూ కనిపించాడు. అంతే... నాలో రక్తం వేడెక్కింది... నరాలు ఉబికి కళ్ళల్లో ఉక్రోషం కాళ్ళకు పనిపెట్టింది. నేను వెనుక పరుగెడుతుంటే... అతను ముందు పరుగెడుతున్నాడు. ప్రాణం కోసం నేను... ప్రాణభయం కోసం అతను... అలసిపోయేదాకా పరుగెత్తాం... వెళ్తూ వెళ్తూ అమ్మవారి గుడిముందు నిటారుగా నాటిన శూలాన్ని లాక్కొని విసిరాను. అంతే... అది వెళ్ళి రవి కాళ్ళకు అడ్డుపడింది. సరిగ్గా... బురదగుంటలో పడిపోయాడు.

ఆడది తిరగబడితే పరిణామం ఎలావుంటుందో రుచిచూపించాను. అదే బురదలోకి ఎడమకాలితో తొక్కి అదిమివేశాను...తను అరుస్తున్నాడు...నేను నవ్వుతున్నాను... గతం నా మనసులో గింగిరాలు కొడుతున్న కొద్దీ కసిగా అదిమి... బతికున్నవాడిపై పెద్ద బండం వుంచి సజీవ సమాధి చేశా ను..విలవిల తన్నుకుంటూ ప్రాణాలు వదులుతూనే చేసిన పాపానికి ప్రాయశ్చిత్తపడ్డాడు. ఇంతటితో నేర పర్వం ము గింపుకు రాలేదు... నా కన్ను జగ్గారెడ్డిపై పడింది... తను ఎంత అప్రమత్తంగా వున్నా... నా కనుసన్నల్లో బంధింపబడుతూనేవున్నాడు... అకాల మృత్యువు న్యాయరూపంలో జగ్గారెడ్డి చుట్టూ పాశంలా అల్లుకుంది... శరీరంలో ఒక్కొక్క భాగాన్ని కోసి కారం పెట్టాను. ఆపై ఒళ్ళంతా తాడుతో బిగించి... అరంగుళం కూడా చోటివ్వకుండా జనసంచారం లేని చోటున పడేశాను... తగిలిన గాయాలపై చీమలు కుడుతుంటే... అల్లాడిపోయాడు... తోడేళ్ళు వచ్చి శరీర భాగాల్ని కొరకుతుంటే విలవిలలాడాడు... చిత్రవిచిత్ర నీచ నికృష్టంగా ప్రాణాలు వదిలాడు.

చివరిగా... నా శక్తి మాదాలయ్యపై చూపించాల్సి వచ్చింది. చాకచక్యంగా బంధించాను... గోర్లు పెరికి కారం పెట్టాను... ఒళ్ళంతా గాట్లు వేసి హింసించాను... తను చేసిన తప్పుకు నేను వేసిన శిక్ష చాలా చిన్నది... బట్టల్లో పలికి జెర్రులు వదిలాను... చివరిగా గుర్రానికి కట్టి స్వారీ చేసాను... పీసులుగా... కండకండాలుగా అతని శరీర భాగాలు ఊడిపోయాయి... అసహ్యంగా చస్తుంటే... నేను నవ్వాను... ఇంకా ఐపోలేదు... ఇలాంటి నికృష్టులు సమాజంలో ఇంకా తిరుగుతూనేవున్నారు... మారాలి... సైకోలా మారాలి... ఇదివరకు మగ సైకోలనే చూసారు... ఇక ఆడ సైకో ఎలా వుంటుందో చూపించాలి...

అంతలోపే నేను పోలీసులకు దొరికిపోయాను. అమ్మానాన్న మా చిన్నప్పుడే చనిపోయారు. చెల్లెల్ని పోషించుకుంటూ... నా పాటికి నేను బతుకుతున్నాను... అంతలోపే నా కథ మలుపుతిరిగింది... ఛ! తిరగలేదు... తిప్పారు...

వెనకటి కథలాంటి నిజం విన్న పోలీస్ సురేష్ గారు... ఉలిక్కిపడ్డారు...“ఎందుకు అంత ఘోరంగా చంపాల్సివచ్చింది?” అడిగాడతను... అంతలోపే బెల్లు మోగింది. మౌ నంగా లోపలికి అడుగుపెట్టాను... ఎందుకు చంపావన్న విషయం వినాలనే కుతూహలం అతనిలో ఇంకా హెచ్చిం ది... ఒకరోజు చెట్టు క్రింద వున్న అరుగుపై తను కూర్చున్నాడు... నేను నిలబడే అసలు విషయం మొదలుపెట్టాను.

సరిగ్గా ఆకాశం ఎర్ర బడే సమయం... నాకళ్ళు అగ్గి పూలయ్యాయి... అగ్ని కిరణాలు వర్షించాయి... ఆక్రోషం పంజావిసిరింది. అంతే... మదం హెచ్చి... అహం మించి... మానవత్వాన్ని తుంచి. మిన్ను వైపు చూస్తూ కన్నుగానక తిరిగే... మానవ మృగాలను మట్టు బెట్టటానికి సంసిద్ధమయ్యాను. మనిషి భూమిపై పడ్డాక తను ఏడవడం మాని, సాటి మనిషిని ఏడిపించే నూతన శకం ఉద్భవించాక, గుణపాఠం కన్నా... బడిత పాఠమే ఒంటికి బాగా ఒంట బడుతుందని తెలుసుకున్నాను. వాళ్ళకు తెలీదు మృత్యువు వెంటాడుతోందని... చేసిన ఆకృత్యాలను పాశానం మెడకు చుట్టుకుంటుందని తెలీదు. ఒక వైపునుండే దుష్టశిక్షణ సర్వం పేజీలు ఒక్కొక్కటి తిప్పడం మొదలు పెట్టాను. కొంగు నడుముకు చుట్టడం తప్పలేదు. కొప్పు ముడి కట్టడం తప్పలేదు... ఆడతనం మరచిపోవాల్సి వచ్చింది. శిష్టరక్షణ కోసం తపించాల్సి వచ్చింది. సరిగ్గా... అది పాత బంగ్లా మందు నాటు సారాయి కొట్టు... గొంతులోకి మందు దింపడానికి రెడీగా వున్నాడు నరసింహుడు... పక్కనే వున్న నారు తాడు భుజానికి వేసుకున్నాను. కూరగాయలు తరిగే కత్తి, వేట మొదలు పెట్టినప్పుడే నడుములో చిక్కిలించాను.

★★★

సభ్యసమాజంలో మనుషులకన్నా పశువులే క్రమశిక్షణగా బతుకుతున్నాయి... భగవంతుడు సృష్టి విస్తరింపజేయడానికి, రతిక్రీడలో జీవుల్ని తరిస్తూనే జన్మసాఫల్యానికి నాంది పలికిస్తున్నాడు... అదిప్పుడు... వేయి పడగలుగా విస్తరించి కామం రూపంలో అబలల్ని బలి తీసుకునేదాకా వచ్చింది... ఆటోలో లిఫ్ట్ అడిగిన పాపానికి నా చెల్లెలు బలైపోయింది... చెట్ల మాటను నా చెల్లెలి మానం మంటగలిసిపోయింది... ఎదిరించిన పాపానికి నా ప్రాణం మీదికొచ్చింది... ఒకరు కాదు ఇద్దరు కాదు... నలుగురు కలిసి మూకుమ్మడిగా విజృంబించిన ఘోరానికి నా చెల్లెలు ప్రాణాలు వదిలింది. కళ్లెదుటే ఇంత జరుగుతున్నా... కళ్ళుండీ చూడలేని కబోధినయ్యాను... ఎదిరించలేని నిస్సహాయకురాలినయ్యాను... కళ్ళల్లో నీళ్ళు రాలిపోతున్నాయి...చెల్లెలి చావుకేకలు హృదయాన్ని కదిలిస్తున్నాయి... ఆడబిడ్డనే జాలి అనుమాత్రమైనా

# శిక్ష

**- నరెద్దుల రాజారెడ్డి**



లేకుండా... నోట్లో గుడ్డలు కుక్కి పొత్తి కడుపును నలుపుతుంటే... నాలో నరాలు తెగిపోయినంత బాధయింది..నా చెల్లెలు చేసిన తప్పు ఒక్కటే..తను అందంగా పుట్టిన పాపం... మం చి డ్రెస్సు వేసుకొని సమాజంలో తిరిగినందుకు శాపం...

మనుషుల్లో మృగాలున్నారని ఏమారింది... అందుకే కాముకుల వలలో బందీ అయింది... తనను కన్న అమ్మ కూడా ఒక ఆడదేనన్న ఇంగితజ్ఞానాన్ని విస్మరించారు వారు... కామవాంఛను కళ్ళనిండా నింపుకొని మానవత్వాన్ని తరిమికొట్టారు. ఈనాటి ఆడపిల్ల రేపు తల్లిగా మారి సృష్టికి మూలం అవుతుందనే లోకజ్ఞానాన్ని త్యజించి... మొగ్గలోనే తుంచేయాలనే తుచ్ఛమైన ఆలోచన మనసు నిండా నింపుకున్న విషపురుగులయ్యారు...

నా ఈ మాటతో పోలీస్ సురేష్ ముఖంలో ఏదో వెలుగు ప్రసరించింది. నన్ను ఎలా మెచ్చుకోవాలో అర్థం కాలేదన్నట్టు... స్వచ్ఛమైన ఆనంద ముఖకవళికలతో నన్ను చూస్తూ నిలబడిపోయాడు. “నీలాంటి వారికి మంచిరోజులు వస్తాయమ్మా” ఈ మాట మాత్రం అనగలిగాడు. ఆ మాటకు అప్రయత్నంగానే చిరునవ్వు నా కొన పెదాల్ని తాకింది. మగువ స్వేచ్ఛ గా సమాజంలో తిరిగినరోజే మం చిరోజులు... కొంగు నడుముకు చుడితే గాని పరిష్కారం దొరకదు. మగ మనిషిలా విజృంబిస్తే గాని కామాంధుల బారినుండి విముక్తి లభించదు. తాకాలని చూసే కాముకుల కళ్ళు రక్కితే గాని స్వేచ్ఛ లభించదు... ఆడదంటే ఒక శక్తి... దాన్ని బయటికి తీసి శీలానికి కవచంలా తొడిగినప్పుడే అబల నిర్భయంగా తిరుగుతుంది

తమకు తోడబుట్టిన ఆడబిడ్డలున్నారన్న వెనకచూపు మాని, కామవాంఛతో కసిగా ముందుకు దూకారు. ఎక్కడినుండి ఉద్భవించామన్న సంగతి గాలికి వదిలి... పవిత్రమైన జన్మస్థానాన్ని చిదిమివేసిన నీచనికృష్టులు వాళ్ళు... “ఛ! మిమ్మల్ని కన్న అమ్మలు యుక్తవయసులోనే మీలాంటి కామాందులకు బలైవుంటే... ఈపాటికి మీరుండేవారు కాదురా... ఆడతనానికి, అమ్మతనానికి తేడా తెలియని మూర్ఖులు...” అంటూ ఏడుస్తూనే కూర్చున్నాను...

చెల్లెలి చావుకేకలు కలలో కూడా గగుర్పాటును కలిగిస్తున్నాయి... ఆ కామాంధుల కళ్ళు మూతపడేవరకు ప్రతి రాత్రి జాగరణ చేసాను... ఆడది నిద్రపోతే శీలం దక్కని ఈ నీచపు సమాజంలో నిర్భయంగా బతకలేక పోతున్నందుకు సిగ్గుపడ్డాను. ఎదిగే చెట్టు చుట్టూ వున్న కలుపుమొక్కల్ని పెరికితే సంతోషపడే రైతున్నాడు గాని, సమాజంలో చీడపురుగుల్ని చంపితే సంతోషించే చట్టాలు లేవు. అందకు ప్రత్యేక డిపార్ట్‌మెంట్స్ వున్నాయి... వారు చేసిందే న్యాయం... చెప్పిందే వేదం... జరుగుతున్న ఘోరాన్ని చట్టానికి చూపమన్న తప్పుకు... సందుగొందుల్లో అయాయక అబలల శీలాలు రివ్వున గాల్లో ఎగురుతున్నా... పట్టించుకునే నాదుడు లేడు... కనుక్కొనే చట్టాలు లేవు. అందుకే తిరగబడ్డాను... రక్షకదళం వుందని తెలిసి కూడా నేను వెనకాడలేదు... నేరస్థుడు నేరం చేసాడనే కఠిన నిజం తెలిసి కూడా... విచారణ పేరుతో నేరానికి తిండి పెట్టి... గూడునిస్తుంది చట్టం... అది నాకు నచ్చదు కాబట్టే... ఎక్కిడికక్కడనే నేర పరిష్కారానికి తొలిమెట్టుగా... నేరంలోనే న్యాయానికి పరిష్కారం చేసాను...

★★★


నా ఈ మాటతో పోలీస్ సురేష్ ముఖంలో ఏదో వెలుగు ప్రసరించింది. నన్ను ఎలా మెచ్చుకోవాలో అర్థం కాలేదన్నట్టు... స్వచ్ఛమైన ఆనంద ముఖకవళికలతో నన్ను చూస్తూ నిలబడిపోయాడు. “నీలాంటి వారికి మంచిరోజులు వస్తాయమ్మా” ఈ మాట మాత్రం అనగలిగాడు. ఆ మాటకు అప్రయత్నంగానే చిరునవ్వు నా కొన పెదాల్ని తాకింది. మగువ స్వేచ్ఛ గా సమాజంలో తిరిగినరోజే మం చిరోజులు... కొంగు నడుముకు చుడితే గాని పరిష్కారం దొరకదు. మగ మనిషిలా విజృంబిస్తే గాని కామాంధుల బారినుండి విముక్తి లభించదు. తాకాలని చూసే కాముకుల కళ్ళు రక్కితే గాని స్వేచ్ఛ లభించదు... ఆడదంటే ఒక శక్తి... దాన్ని బయటికి తీసి శీలానికి కవచంలా తొడిగినప్పుడే అబల నిర్భయంగా తిరుగుతుంది. మంచిరోజుల కోసం ఎదురు చూడకూడదు... మంచిరోజుల్ని మనమే తెప్పించాలి. అమ్మపాలతో స్వచ్ఛంగా పెరిగిన ఏ మగాడు కన్నె ప్రాయం వైపు కన్నేయడు. అమ్మ ఒడిలో ఆటలాడుకున్నవాడు అమ్మాయి ఒడిని ఆశించడు. అమ్మ చేత్తో గోరుముద్దలు తిన్నవాడెవ్వడు అమ్మాయిల జోలికి వెళ్లడు... ఆడదంటే అమ్మే కదా అనుకునేవాడెవ్వడు... తనలోని కామవాంఛకు స్త్రీని బలిచేయడు.

న్యాయానికి శిక్ష పడినందుకు జైలు గోడలు కూడా ఘొల్లుమన్నాయి... న్యాయం నాలుగు గోడల మధ్య బందీయైన పాపానికి, అన్యాయం పకపక నవ్వింది. కళ్ళు తెరవని చట్టంతో దోబూచులాడింది. మంచిరోజులున్నాయన్న సురేష్ మాటకు పగలబడి నవ్వేసాను.




ప్రేమ కూడా ఒక విద్యలాంటిది. కనుక కష్టపడి ఆ విద్య నేర్చుకోవాలి. -డి.హెచ్.లారెన్స్


# సూర్య బుడత



## దారిని కనుక్కోండి



## రంగులు వేయండి




## నమ్మకం - నీతి - నిజాయతీ

సోము, అప్పారావు ఇంట్లో పనివాడు గా ఉండేవాడు. అప్పారావు కి సోము మీద చాలా నమ్మకం ఉండేది. కానీ సోము ఎంత నిజాయతీగా ఉండేవాడంటే బజారులో కొన్న ప్రతీ సరుకు కు చివరికి కూరలు కొన్నా ఆకుకూరలకూ కరివేపాకు కొత్తిమీరకు షాప్ వాడితో కాగితం మీద వ్రాయించి, ఇంటికి రాగానే అన్ని బిల్లులతో మిగిలిన సొమ్ము తో సహా అప్పారావు కి ఇచ్చేవాడు. ఒకనాడు అప్పారావు ఇంటికి తన బాల్య మిత్రుడు పాపారావు వచ్చాడు. అప్పారావు తన పనివాడి మంచి గురించి తెగ చెప్పి మురిసి పోయాడు. నీకు ఇంత మంచి పనివాడు దొరకటం గొప్ప అదృాఎష్టం. అయినా నీకు ఒక చిన్న సలహా చెబుతా పాటించు, అది కూడా బాగా జరిగితే ఇక నీ ఇనపెట్టె తాళం వాడికి ఇచ్చినా నీవు భయ పడాల్సిన పని లేదు అని చెవిలో ఏదో చెప్పి పాపారావు ఆ రోజు సాయంత్రం వెళ్ళిపోయాడు. పాపారావు చెప్పిన ప్లాన్ ఒక పది రోజులు అమలుపరచాడు అప్పారావు, ఇంతలో ఒకటో తారీకు వచ్చింది ఇదిగో నీ జీతం అని రెండు వందల రూపాయలు సోము చేతిలో పెట్టాడు, ఐదు వందలకు బదులు రెండు వందలే ఇచ్చారు, మిగిలిన సొమ్ము చాక్ పీస్ సున్నాలలో ఉంది తీసుకో అన్నారు అప్పారావు. ఎంతో హుషారుగా చాక్ పీస్ సున్నాల లోని సొమ్ము తెసుకోవటానికి ఇల్లంతా తిరిగాడు సోము, సున్నాలలో అంకెలు దాని క్రింద డేట్స్ కనిపించాయి. ఐదు సున్నాలలో అంకెలు కలిపితే మూడు వందలు అయింది. అప్పుడు సోముకి అర్ధ మయ్యింది ఆ చోట్ల యజమానే సొమ్ము పెట్టి తన నిజయతిని పరిక్షించారని. యజమాని కాళ్ళ మీద పడి విలపించాడు, ఇక ముందు ఎటువంటి చిన్న తప్పులు చేయనని ఎంతో ప్రాధేయ పడ్డాడు అయినా కనికరించని యజమాని తక్షణమే యజమాని ఆ పనివాడిని పని నుండి తొలగించారు. చూసారా బాలలూ క్షణిక లాభానికి నిజాయతీ లోపిస్తే అసలు ఉద్యోగానికే ముప్పు వాటిల్లింది, అందుకే నమ్మకం నీతి నిజాయతీ మూడు జీవితంలో ఎప్పటికి కాపాడుకోవాలి, క్షణిక లాభానికి ఎప్పటికి బలి చేయకూడదు, దానివలన జీవన మనుగడకే ముప్పు వాటిల్లుతుంది.

## చుక్కలు కలపండి



## తేడాలు గుర్తించండి





ఒక తెలివి తక్కువ స్త్రీ ఒక తెలివైన పురుషుణ్ని అదుపులో పెట్టవచ్చు. కాని అతి తెలివైన స్త్రీని అదుపులో పెట్టడానికి పురుషుడు మూర్ఖుడై వుండాలి. -రుడ్యార్డ్ కిప్లింగ్

## వాత్సాయన



# భావ ప్రపంచ విహారం సెక్స్

స్త్రీ పురుషుల శృంగార కలయిక, నిరుపమానమైన సౌఖ్య తను పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటానికి ఏర్పరుచుకున్న వేదిక. బాహువుల్లో బంధించి తన ఆవేశాన్ని ఆమెలో జొ ప్పించి, తన ఆర్తిని, తపనను, కోరికను తీర్చుకుంటూ తా దాత్మ్యతను పొందుతాడు పురుషుడు. అదే సమయంలో అ తని ఆనందం కోసం తన సౌఖ్య ద్వారాలను తెరిచివుంచి అ తనిలో కరిగిపోతూ, అతనితో ఐక్యమైపోతూ స్వర్గపుటంచు లను స్పృశిస్తుంది స్త్రీ. శారీరకంగా ఏర్పడే ఈ సంయోగం, ఇరువురి మానసిక ప్రణయ సంగమానికి, భావ ప్రపంచ విహారానికి తోడ్పడుతుంది. ఒకరిలో ఒకరు కలిసిపోయే ఈ అద్భుత సమయంలో అపూర్వమైన ఊహా ప్రపంచం, తదానుభూతి సున్నితత్వం కలబోసిన మనోభావాలు ఆత్మ తృప్తికి దారి తీస్తాయి. ఈ ఆత్మతృప్తి మనిషి జీవితాన్ని నం దనవనంగా మార్చడమే కాదు, మధురమైన ప్రణయ బం ధాన్ని పెంపొందిస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యానికి, సుఖ సంతో షాలకు నిలయంగా మారుస్తుంది. లైంగిక బంధం అంటే 'రతిక్రియ' అని కొందరు అంటే మరికొందరు దీన్ని ప్రణయబంధం అంటారు. 'మైధునం'గా పుస్తకాల్లో వివరించే ఈ శృంగార కార్యాన్నే జంతువు లలో పునరుత్పత్తికై స్త్రీ పురుష జంతువులు 'కలవడం' అం టారు. ఈ సంయుక్త చర్యకు అనేక పేర్లు, అనేక నిర్వచనాలు వుంటాయి. సెక్స్ అంటే నిర్వ చనం ఏ ఇద్దరు వ్యక్తుల మధ్య ఒకేలా వుండదు. అలాగే ఒక మనిషికి అన్ని వేళలా ఒకేలా వుండదు.

భావోద్వేగాల ప్రకంపనలను బట్టి, మానసిక అవసరాలను బట్టి 'సెక్స్' అంటే పలు రకాల సమయాల్లో, పలురకాల నిర్వచనాలను ఏర్పరుచుకోవడం జరుగుతుంది. జంతువు లు కేవలం పునరుత్పత్తి కోసమే కొన్ని రకాల ఋతువులలో కలయికకు సిద్ధమవుతాయి. మనిషి విషయంలో అలా కాదు, అన్ని ఋతువులలో లైంగిక ప్రక్రియకు ప్రధానమైన ప్రాధ్యానత నివ్వడం జరుగుతుంది.

సైంటిస్టులు దీనిని శారీరక అవసరంగా మాత్రమే గుర్తిం చినప్పటికీ, ఈ చర్య వల్ల కలిగే మానసిక ఉద్వేగ ఫలితాలు శాస్త్రీయ కాలమానాలకు అతీతమైనవి. మనుషులలో కూడా ఇది పునరుత్పత్తి కోస మే, శారీరక ఆకృతిలో తగిన విధంగా అమరిక జరిగి, మైధునం సాగించినప్పటికీ ఈ పునరుత్పత్తి చర్యే మనిషి తన అస్తిత్వం కోసమై చేసే శోధన అవుతుంది.

భావాతీతమైన ధ్యానం, అద్భుతమైన మానసిక శక్తుల ఐక్యత ఏర్పడే చర్య ఫలితంగా మనిషి జీవితానికి ఏర్పడే లాభాలు ఒకటి రెండు కావు. ఇవి అనంతమైనవి.



మీ పరిస్థితి అర్థం చేసుకోగలను. ఉద్యోగరీత్యా చేయవ ల్సిన విధులను నియంత్రించలేం. కానీ కొంత ప్రణాళిక వుంటే మీ లైంగిక జీవితాన్ని సుఖ మయం చేసుకోవడం కష్టం కాదనుకుంటాను. మీ ఉద్యోగ విధులను మినహా యించి, మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేసే పనులు ఇంకా ఏమేమి వున్నాయో అంచనా వేయండి. ఉదాహరణకు ఆది వారం మీకు సెలవు వుండవచ్చు. అటువంటపుడు మీరు ఏదయినా ఊళ్లో చిక్కు బడిపోయినందువల్ల ఆదివారం వృ థా అవుతున్నదా గమనించండి. లేదా బంధుమిత్రుల తాకి డి లాంటివి మీ విలువైన సమయాన్ని ప్రభావితం చేస్తున్నా యేమో గమనించండి. మీ కార్యక్రమాలను మరింత ఎక్కువ క్రమబద్ధం చేసు కోవడం ద్వారా మీ భార్యతో గడిపే అవకాశాన్ని పెంచుకోవచ్చు. మీరు ఉద్యోగరీత్యా వెళ్తున్న ఊళ్లకు మీ భార్యను కూడా తీసుకువేళ్లే అవకాశం వుందే మో ప్రయత్నించండి. మీరు విధినిర్వహణలో వున్నట్లు అవు తుంది. మీ భార్యతో ఆనందంగా టూర్‌కు వచ్చినట్టు వుం టుంది. ప్రతిపనిని ఒక టైం టేబుల్ ప్రకారం చేయడం అల వర్చుకుంటే ప్రతిపనికి ప్రాధాన్యత ఇచ్చినట్టు వుంటుంది. మరీ ముఖ్యంగా, మీ సెక్స్ జీవితాన్ని పరిరక్షించుకోవడం జరుగుతుంది.

ఓరల్ సెక్స్ చేసినపుడు, నోటిలో స్కలనం అయితే గర్భం రాదు. కాని నోటిలో చిగుళ్లు పగిలి వుండడం కాని, ఇత రత్రా ఏమయినా పుళ్లు వున్నా సుఖవ్యాధులు అంటుకునే ప్రమాదం వుంది. ఎయిడ్స్ కూడా ఈ విధంగా సోకే అవకా శం వుంది. పిరియడ్స్‌లో వున్నపుడు గర్భం రాదు. అయితే పిరియడ్స్ జరుగుతున్నపుడు, రతి చేయడం ఇబ్బందిగా వుంటుంది. ఇక గర్భం రాకుండా చేయగలిగే భంగిమ ఇంకా కనుగొనబడలేదు. స్త్రీ పురుష జననేంద్రియాలు ఎలా కలిసినా గర్భం వస్తుంది. పురుషాంగం యోనిలో ప్రవేశిం చినా లేక యోని సమీపంలో స్కలనం అయినా, గర్భం వచ్చే అవకాశాలు వుంటాయి.


## తూర్పు-పడమర

# విజ్ఞాన వాస్తు

**4. భద్రాసనాకార భూమి**

ఇటువంటి భూమిలో నాలుగు కోణ దిశల్లో స్థలం సమాన పాళ్లలో అధికంగా కనిపిస్తుంది.

'సుఖసౌఖ్య దావృద్ధిశ్చ భద్రం భద్రాసనం భవేత్'
అనగా ఈ స్థలం సుఖసౌఖ్యాలను కలిగిస్తుంది.




**5. చక్రాకార భూమి**

వృత్తాకారంలో మూలలు ఏర్పడతాయి. చక్రాకార భూమి దరిద్రం, సంతాన నష్టం, సౌఖ్య నాశనాన్ని కలుగ జేస్తుంది. కావున ఈ భూమిలో నివాసం మంచిదికాదు.

**6. విషమ బాహు భూమి**

చతురస్రాకార భూమిలో ఏదైనా ఒక భుజం ఎక్కువగా ఉంటే అది విషమాకార స్థలం అవుతుంది.

ఇంకో విధంగా చెప్పాలంటే ఎదురెదురు సమాన కొలతలు గల దిక్కులుండి మిగిలిన ఎదురెదురు దిక్కుల్లో ఏదేని ఒక దిక్కున విదిక్కునకు స్థలం పెరిగి ఉంటే అది విషమకార స్థలం అవుతుంది.

ఫలితం 'విషమే శోక లక్షణం' అనగా విషమ బాహువు శోకాన్ని కలిగిస్తుంది. సంతాపాలను కూడా కలుగ జేస్తుంది. ప్రస్తుత కాలంలో దీనిని తప్పుగా అర్థం చేసు కుని, అన్ని స్థలాలను ఈశాన్య దిక్కునకు పెంచి విషమ బాహువుగా చేస్తున్నారు.

'మాష .........' అనే ప్రాచీన కారిక వలన ఈశాన్యం మినప గింజ ప్రమాణ మాత్రం పెరగాల్సి ఉంది. ఈ ప్రస్తుత కాలంలో ఈ వీధిని అతిక్రమించి చాలా ఎక్కువ ఈశాన్యాన్ని పెంచి ఈతి బాధలకు లోనవుతున్నారు.

**7. త్రికోణాకార భూమి**

మూడు కోణాలు మాత్రమే కలిగిన భూమిని త్రికోణాకార భూమి అంటారు. దీనినే త్రిభుజం అని కూడా అంటారు. దీనివల్ల రాజులవల్ల (ప్రస్తుత కాలంలో అధికారులవల్ల) భయం, సంతాన సౌఖ్య నాశ నం కలుగుతుంది.

**8. శకటాకార భూమి**

బండి గూడు వంటి ఆకారం గల స్థలం నివాస స్థలానికి తగినది కాదు. దీనిలో నివశించే వారికి ధన క్షయం కలిగి ద్రారిద్యం సంభ విస్తుంది. అంతేకాక, సంతాన సుఖం నాశన మవుతుంది.

**9. దండాకార భూమి**

రెండు అభిముఖ దిశలు సమాన కొలతలు కలిగి, కర్ర వలె పొడవుగా ఉన్న భూమిని దండాకార భూమి అం టారు. వెడల్పు కంటే పొడవు రెట్టింపు ఉంటుంది. ఈ రకమైన భూమి పశుహాని, ధనహానిని కలిగిస్తుంది.

**10. పణవాకార భూమి**

పణవం అనగా ఢక్కా అని అర్థం. విదిక్కుల్లో స్థలం ఉండదు. లోపలికి చొచ్చుకుని ఉండి ఉంటుంది. దిక్కుల్లో నాల్గు వైపుల (జూదపు చిక్కువలె) పెరిగి ఉం టుంది. ఈ స్థలంలో నివశించే వారికి నేత్ర సంబంధ మైన వ్యాధులు కలుగుతాయి. వీరి సంతతిలో గ్రుడ్డి వారు పుట్టే అవకాశం ఉంది.

**11. మురజకార భూమి**

మద్దెల ఆకారం గల భూమి ఇది. ఈస్థలంలో నివ శించే వారికి భార్య మరణించే అవకాశం ఉంది. ముఖ్యంగా స్త్రీ సౌఖ్యం నశిస్తుంది. విశ్వకర్మ ప్రకాశిక ప్రకారం ఇందులో నివశించేవారికి సంతానం పుట్టి పోవ డం వల్ల గాని లేదా సంతానం కలుగక పోవడంవల్ల గాని వంశహాని కలుగు తుంది.

**12. బృహన్ముఖ భూమి**

బృహన్ముఖ భూమి అనగా స్థలం ముందు భాగం ఎక్కువ గలిగి, వెనుక భాగం తక్కువ గలది. ఇది ధన నాశ నాన్ని కలిస్తుంది. దరిద్ర్యాన్ని చేస్తుంది. బంధు నాశనం, అధిక నష్టాలు కలుగుతాయి.

**13. వ్యజనాకార భూమి**

ఇందులో నివశించేవారికి ధన నష్టం, వ్యాపార భంగం, ఉద్యోగాలు పోవడం జరుగుతాయి.

**14. కూర్మ పృష్టాకార భూమి**

నివాస స్థలం తాబేలు చిప్పలాగా వంగి ఉంటే దానిని కూర్మ పృష్టాకార భూమి అంటారు. అంటే ఒక దిక్కులో స్థలం దీర్ఘంగా ఉండి, దాని పార్శ్వంలో విదిక్కులు కోణా లుగా ఉంటాయి. ఇందులో నివసించే వారికి నిరంతరం శోకం, బంధనం (ఖైదు), రాజబంధనం (శిక్షలు పడటం) కలుగుతాయి.

**15. ధనురాకార భూమి**

ఒక దిక్కులో స్థలం పొడవుగా ఉండి, మిగిలిన మూడు దిక్కుల్లో విల్లు వలె వంపు తిరిగి ఉంటే అది ధనురాకార స్థలం అంటారు. దీనిలో నివశించేవారు అపకీర్తి పాలై నిరంతరం వ్యధలు పొందుతారు. చోరుల వల్ల బాధలు కూడా పడతారు. దీనిని కొందరు అర్థవృత్తమని అంటారు.

-సుసర్ల బాబురావు
ఎం.ఏ (ఆస్ట్రాలజీ)

## జాతకం

# తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరికాదు

నా ఆర్థిక పరిస్థితి ఏం బాగోలేదు. గత నాలుగు నెలలుగా శాలరీ, నా ఉద్యోగ స్థితి ఎలావుం టుంది? భవిష్యత్తులో వేరే ఉద్యోగం దొరుకు తుందా?

– కె. లక్ష్మీ కుమార్, నెల్లూరు

మీరు ఇపుడున్న జాబ్‌లోనే కొంతకాలం ఉం డండి. 2014 నవంబర్ తర్వాత మార్పుం టుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి బాగా నే ఉంటుంది.

కొన్ని పరిహారాలు పాటించడం మేలు.

'సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయనమః' అనే మంత్రాన్ని రోజూ గంటసేపు జపించడం మేలు. ఏ రకమైన రత్నం ధరించవద్దు కొన్ని రోజులు. ప్రతి బుధవారం దేవాలయ సంద ర్శ న మంచిది. వచ్చే సంవత్సరం నవంబర్ నుంచి రవి ప్రవేశం వలన స్థలమార్పు కూడా ఉంటుంది.

నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది? ప్రయివేటు ఉద్యోగం దొరుకుతుందా లేక ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?

– పింగళి శ్రీనివాస్, విజయవాడ

గవర్నమెంట్ జాబ్ అవకాశాలు కొంచెం సుమా రుగా ఉన్నాయి. ఏ జాబ్ చేసినా మంచిదే చేసే అవకాశాలున్నాయి ముందు ముందు. అందుకు కొన్ని పరిహారాలు పాటించడం మేలు. ఉగాది సమయానికి వృత్తి, వివాహం వరుసగా సూచింపబడుతున్నాయి.

పరిహారాలు...

ఉండే ఇల్లు ఎట్టి పరిస్థితుల్లో వాయువ్య ముఖం (పశ్చిమ /ఉత్తరం) కాకూడదు. అలాగే వాయు వ్యంలో ఎలాంటి దోషాలు ఉండరాదు. బహుశా మీరుండే ఇంటికి ఈ రకమైన దోషా లు ఉంటే చూసుకోండి. వేలుకి 'ముత్యం' పనికిరాదు. కుడిచేతి ఉంగరం వేలుకి కెంపు, చూపుడు వేలుకి కనకపుష్యరాగం కలిపి ధరించండి. తూర్పు, ఈశాన్యం మీకు బాగుంటాయి.

నా పుట్టిన తేది సరిగా తెలియదు. నేను 1996లో ఎంసీఏ పూర్తి చేశాను. ఇప్పటికీ ఉద్యోగ స్థిరత్వం లేదు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులతో బాధపడుతున్నాను. ప్రస్తుతం ఓ చిన్న కంపెనీలో తక్కువ శాలరీకి పని చేస్తున్నాను. నాకు పర్మినెంట్ ఉద్యోగం ఎప్పుడు లభిస్తుంది.

– జి.రామ్మోహన్

లేని వారికి దానము ఇస్తున్నట్లు గా భావన చేయండి. వీలైతే పంచ దార, బి య్యం పిం డి కలిపి ఇంట్లో ఎక్కు డన్నా కనీ సం కొన్ని రోజులు చీ మ ల కు ఆహారపదా ర్థంగా అం దించండి.



'శ్రీరాజ మాతం గ్యైనమః' మంత్రాన్ని ప్రతి రోజు కనీసం గంట పఠించండి. ఇంట్లో ఏమైనా ఈశాన్య దోషాలుంటే సరిచేసు కోగలరు. వేలుకి రత్నాలేమైనా ఉంటే కొన్ని రోజులు తీసెయ్యడం చాలా మం చిది. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. 21 వారాలలో మంచి ఫలితాలుంటాయి.

★★★

మేడమ్, నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకు తుంది?

– వెంకట్, ఏలూరు

మీకు ప్రస్తుతం ఏలిన నాటి శని దశ నడుస్తు న్నది. అయినప్పటికీ ఈసంవత్సరం కన్నా వచ్చే సంవత్సరం ఫలితాలు బాగుంటాయి. పరిహా రాలు పాటిస్తే అన్ని విధాలా మంచిది.

తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరిపడదు. వీలైనంత వరకు మీ కార్యక్రమాలు 'పడమర' వైపు అయితే మంచిది. మీకు పడమర, ఉత్తరం పనికి వస్తాయి. ఇంద్రనీలం (1 కేరట్‌పైన) కుడి చేతి మధ్య వేలుకి ధరించండి. ప్రతి ఆదివా రం దేవాలయ సందర్శన. సూర్య నమస్కారాలు చాలా మేలు. అరుణ, ఆదిత్య హృదయ పారా యణ మంచిది.

నా డేట్ ఆఫ్ బర్త్ తెలియదు. నేను కోరుకున్న నెంబర్ 99. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ప్రతి విషయంలో ఆటంకాలు ఎదురవు తున్నాయి. రావలసిన డబ్బులు రావడం లేదు. ఏం చేస్తే నాకు కలిసివస్తుందో చెప్పండి.

– మద్దినేని అంకమ్మ చౌదరి

మీరు అడిగిన దాని ప్రకారం నడుస్తున్న సమ యంలో తీవ్ర ఆటంకాలున్నాయి. చివరి క్షణం లో ఆశాభంగాలు వస్తున్నాయి. కొన్ని పరిహా రాలు పాటించండి. ప్రతి గురువారం, శనివా రం దేవాలయ సందర్శన, శనివార నియమం, శనికి సంబంధించి 'నువ్వులు' దానం. రత్నాలు ధరిం చనవసరం లేదు. కొత్తగా ఇక ముందు ఎవరికీ అప్పులు ఇవ్వొద్దు.

పేరు: హేమంత్‌కుమార్, పుట్టిన తేదీ: 30-10-1967

పుట్టిన సమయం: రాత్రి 9-15, పుట్టిన ఊరు: వరంగల్

ప్రశ్న: నేను కెనడ వీసాకి అప్లై చేసినాను, కెనడాకి ఎప్పుడు వెళ్తాను. దయచేసి చెప్పండి. నేను ప్రస్తుతం నైజీరియాలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాను.

ప్రస్తుతం బాగానేవుంది. మీ ఆశలు నెరవేరే సమయం ఆసన్నమైంది.

పరిహారాలు:– పుష్యరాగం మీ చేతికి ఉంటే తీసెయ్యండి – డైమండ్ (11 సెంట్స్) ఎడమచేతి మధ్య వ్రేలికి శుక్రవారం ఉ. 6 గం॥లకు ధరించండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................

పుట్టిన తేదీ : ..................................

పుట్టిన సమయం : ..............................

పుట్టిన ఊరు (మండలం) : ...................

ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185,
siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City,
Hyderabad - 500 072.

## 2-10-2016 నుండి 8-10-2016 రాశిఫలం




మేషం: Aries( అశ్విని, భరణి, కృత్తిక – 1)పారంభంలో తండ్రి తరపు వారితో చిక్కులు . ధనం నిలువ తగ్గిపోవుట. పెద్దవారి యొక్క కోపానికి గురవుతారు. వృత్తిలో అభివృద్ధి ఉంటుంది. గౌరవం పెరుగు తుంది. కోర్టు వ్యవహారాలు, ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. అభివృద్ధికి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. మీ కింద పనిచేయువారి నుండి సహాయ సహకారాలు పెరుగుతాయి. వృత్తిరీత్యా ప్రయాణాలు చేయాల్సివస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం కలుగవచ్చు.



వృషభం: Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2):: వారారంభంలో ధనలాభం. విలువైన వస్తువుల కొనుగోలు, ఆర్థిక పరిస్థితిలో మెరుగు. ఇంటికి కొత్త మెరుగులు, ఇళ్ల క్రయవిక్ర యాల్లో లాభం, గృహనిర్మాణానికి విస్తరణకు నిధుల లభ్యత. వారం మధ్యలో పిల్లలు, ప్రియతముల వల్ల సమస్యలు. ప్రేమికుల మధ్య మనస్పర్ధలు. అనవసరఖర్చులు. వినోద, విలాసాలకు అధిక వ్యయం. స్పెక్యులేషన్లలో నష్టం.



మిధునం: Gemini (మృగశిర –3,4 ,3,4, వారారంభంలో కొత్త నిర్ణయాలు, నూతన ఉత్సాహం. ఆరోగ్యం, అందం. ఆకర్షణ మెరుగవుతాయి. ఓ శుభవర్తమానం అందుతుంది, పర్యట నకు అవకాశం. సోదరీసోదరుల కలయిక. అగ్రిమెంట్లు, సంప్రదింపులు, లాభదాయక చర్చలు. వారాంమధ్యలో కుటుంబంలో కొన్ని దుష్పరిణామాలు, తల్లి అనారోగ్యం పట్ల శ్రద్ధ. వైద్య ఆరోగ్య అవ సరాలకు, ఫిట్నెస్ కోసం ఖర్చు. వ్యవసాయం, ఫలసాయం, పరిశ్రమల్లో అధికోత్పత్తి.



కర్కాటకం: Cancer(పునర్వసు –4 వారారంభంలో దైవచింతన, జ్యోతిష్యం తదితర శాస్త్ర సలహాలు, సంప్ర దింపులు. ఆరోగ్య పరీక్ష, చికిత్స. మత, సేవా కార్యక్రమాలకు ఖర్చు. దేవాలయాలు ఆశ్రమాల సందర్శన. పరోపకారం. వారం మధ్యలో బంధుమిత్రులతో అపార్థాలు. సోదరీసోదరులతో అభిప్రాయభేదాలు.వారికి దుష్పరిణామాలు, ప్రయాణాల్లో అపాయం, ఓ దుర్వార్త.




సింహం: Leo (మఖ, పుబ్బ, ఉత్తర –1):భోజన సౌఖ్యం తగ్గుతుంది. ఖరీదైన వాహనాలలో ప్రయాణం చేస్తారు. స్త్రీలతో పరిచయం అవుతుంది. తీర్థయాత్రలు చేస్తారు. దైవభక్తి పెరుగుతుంది. ఇతరులను సన్మార్గంలో పెట్టే ప్రయత్నం చేస్తారు. రాజకీయ నాయకులపై ప్రత్యర్థులు ఎదురుదెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తారు.




కన్య: Virgo ( ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2):వారారంభంలో వృత్తి ఉద్యోగాల్లో శుభపరి ణామం. అధికారులు, పెద్దల సహకారం, మన్నన. వ్యాపారంలో అభివృద్ధి, కొత్త వ్యాపారాల ప్రారంభం, నిరుద్యోగులకు ఉద్యోగావకాశం. రాజకీయాల్లో రాణింపు. తండ్రి నుండి సహకారం. మతధార్మిక సంస్థల్లో కీలక బాధ్యతలు. వారం మధ్యలో నీరసం, అచేతనత్వం, ఉద్యోగవిధుల నిర్వహ ణలో అజాగ్రత్త. దుష్పరిణామాలు. వ్యక్తిగత విషయాలకు వృత్తి బాధ్యతలకు ఘర్షణ.



తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3)
వారారంభంలో పై చదువులకు అవకాశం, విద్యాభ్యాసం కోసం వలస, పరిశోధనల్లో సత్ఫలితాలు. దూరపు వ్యక్తులతో, బంధుమిత్రులతో సంభాషణ, కోర్టు వివాదాల్లో విజయం. దూరప్రాంతాల్లో జరిగే సభలు, సమావేశాలకు హాజరవుతారు. వారం మధ్యలో ఆందోళనతో ఆరోగ్యం మందగిస్తుంది.



వృశ్చికం: Scorpio (విశాఖ –4 అనూరాధ, జ్యేష్ఠ)అనూరాధ, జ్యేష్ఠ)
వారారంభంలో వ్యాపార, ఆస్తి లావాదేవీల్లోలాభం. రుణమంజూరు. డిపాజిట్లు, వడ్డీలు, ఇన్సూరెన్సు బకాయిల వసూలు, బహుమతులు, కానుకల స్వీకారం, ఏజెన్సీ కమీషన్ వ్యాపారాల్లో షేర్లు డిపాజి ట్లలో లాభం. వారం మధ్యలో పలుకుబడిగల వ్యక్తులతో విభేదాలు, అప్రతిష్ట. సహచరుల సహాయనిరాకరణ. ఆస్తివివాదాలు. పిల్లలవల్ల ఇబ్బంది. రాజకీయ పార్టీలతో సమస్యలు.




ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): వారారంభంలో అవి వాహితులకు వివాహావకాశం. కొత్త పరిచయాలు, అనుబంధాలు. శ్రీమతి లేదా శ్రీవారిలో అభివృద్ధి. భాగస్వామ్య వ్యాపారాల్లో ప్రోత్సాహం. మిత్రులతో సాన్నిహిత్యం, ప్రత్యర్థులపై విజయం. ప్రియతము లతోవిహార యాత్ర. దూర విదేశీ సంబంధాలు పటిష్టమవుతాయి.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ –2,3,4, శ్రవణం, ధనిష్ఠ –1,2):వారారంభంలో కృషి రంగంలో ప్రోత్సాహం. వ్యవసాయం, ఫలసాయం, పరిశ్రమలో అధికోత్పత్తి, విస్తరణ. నిరుద్యోగు లకు ఉద్యోగావకాశాలు. ఉద్యోగులకు వేతనాలు, హోదా పెరుగుదల.స్వయంఉపాధి పథకాలకు నిధులమంజూరు. ఆరోగ్యం మెరుగు. వ్యాయామం, క్రమశిక్షణ వల్ల చురుకుదనం. పెన్షన్, ఇన్సూరెన్స్ డబ్బు అందుబాటు, కంపెనీల్లో వాటాల కొనుగోలు, వారంమధ్యలో న్యాయపరమైన సమస్యలు.



కుంభం: Aquarius (ధనిష్ఠ–3,4, శతభిష, పూర్వాభాద్ర– వారారంభంలో సృజనా త్మక ప్రతిభకు గుర్తింపు, కళలు, క్రీడలు, పోటీల్లో రాణింపు. పిల్లలు, ప్రియతముల్లో అభివృద్ధి వినోదవి హారాలు. స్పెక్యులేషన్‌లో లాభం. కొత్త పరిచయాలు, ప్రేమవివాహాలు. వారం మధ్యలో భాగస్వామ్యంలో నష్టం. స్థిరచరాస్తి వ్యవహారాల్లో ప్రతికూల పరిణామాలు. రావలసిన బకాయిలు అందక ఇబ్బంది.ఆస్తి పంపకాల విషయంలో విభేదాలు. బహుమతులకు భారీగా ఖర్చు.




మీనం: Pisces (పూర్వాభాద్ర –4,,వారారంభంలో ఇంటిపనుల పట్ల ఆసక్తి, ఇంటికి కొత్త మెరు గులు, విస్తరణ. ఇళ్లు పొలాలు ప్లాట్ల క్రయవిక్రయాలు, ఇంట్లో శుభకార్యం. తల్లి ఆరోగ్యం మెరుగవు తుంది. కుటుంబంలో కొన్నిశుభ పరిణామాలు. స్వయం ఉపాధికి ప్రోత్సాహం. గృహపరిశ్రమలకు లాభం. వారం మధ్యలో శ్రీమతి లేదా శ్రీవారితో అపార్థాలు. ప్రత్యర్థుల వల్ల ఇబ్బంది. కుటుంబ కల హాలు. వారాంతంలో రావలసిన క్లెయిములు వసూలు.



న్యాయాన్ని, ధర్మాన్ని, సుఖ సంతోషాలను ఆఖరికి మనిషిలోని దైవత్వాన్ని కూడా యుద్ధం చంపివేస్తుంది. -చార్లెస్ వైనర్

# ఆలయం



## రాక్‌ఫోర్ట్ టెంపుల్

**మూడు దేవాలయాల సమాగయంగా ఉన్న రాక్‌ఫోర్ట్ తమిళనాడులో తిరుచ్చి (తిరుచిరాపల్లి)లో ఉన్నది. పర్వత పాదాల వద్ద మనిక వినాయకర్ దేవాలయం ఉండగా...**

పేరుకు తగ్గట్టు రాక్‌ఫోర్ట్ టెంపుల్... పర్వతంపై 83 మీటర్ల ఎత్తున శిలలో అత్యద్భుతంగా మలచబడింది. ఈ కొండపై మొత్తం మూడు దేవాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయ సముదాయాల నిర్మాణం పల్లవుల హయాంలో ప్రారంభమైనప్పటికీ... ఆ తరువాత విజయనగర రాజుల ఆధ్వర్యంలో మధురై నాయకులు వీటి నిర్మాణాన్ని పూర్తిచేశారు. వీరికాలంలో దేవాలయం ఎంతగానో అభివృాఎద్ధి చెందింది. ఏకశిలను తొలిచి నిర్మిం చిన రాక్‌ఫోర్ట్ పర్వత శిఖరానికి... ఎంతో కఠినతరమైన 437 ఎగుడు మెట్లు ఎక్కితే గాని చేరుకోలేం.
మూడు దేవా లయాల సమాగయంగా ఉన్న రాక్‌ఫోర్ట్ తమిళనాడులో తిరుచ్చి (తిరుచిరాపల్లి)లో ఉన్నది.

పర్వత పాదాల వద్ద మనిక వినాయకర్ దేవాలయం ఉం డగా... పర్వత శిఖరం వద్ద ఉచ్చి పిల్లయార్ కోయిల్ దేవస్థా నం ఉంది. ఇక్కడ... ప్రసిద్ధిగాంచిన శివాలయం తాయుమనస్వామి దేవాలయం ఉన్నది. శిలను చెక్కి అపు రూ ఎంగా మలిచిన ఈ శివస్థలం పర్యాటకులను కనురె ప్పవేయనీయదు. ఇక్కడ ఉన్న దేవాలయ సము దాయంలో... లలితాంకుర పల్లవేశ్వరం అనే పల్లవులు నిర్మించిన దేవాలయం కూడా ఎంతో ప్రఖ్యాతిపొందినది. ఇక్కడ ఎన్నో అరుదైన శాశనాలు పల్లవ రాజు మంహేంద్ర పల్లవన్ గురించి అనేక విశేషాలను తెలియజేస్తాయి. చోళ లు, విజయనగర రాజులు, మధురై నాయకులు ఈ దేవాలయాన్ని విశేషంగా అభివృాఎద్ధి చేశారు. అంతేకా కుండా, కొండపై ఉన్న రెండంతస్థుల తాయుమనస్వామి దేవాయలం ఇక్కడి నిర్మాణాల్లోనే తురుపుముక్కగా అనడం లో ఎలాంటి సందేహం లేదు. అద్భుత కళానైపుణ్యం ఈ దేవాలయం సొంతం. ప్రతిరోజు ఇక్కడ ఆరు రకాల పూజలు జరుగుతాయి. చితిరైలో ప్రతియేటా ఒకసారి బ్రహ్మోత్సవం కూడా జరుగుతుది. ఆదిపూరం, ఫ్లోట్ ఫెస్టివ ల్ జరిగే పంగుని ప్రదేశం కూడా ఇక్కడ ఎంతో ప్రఖ్యాతి పొందిన ప్రదేశం. మధురై నాయకులు నిర్మించిన ఈ రెండు దేవాలయాల్లో ఒకటి శివాలయం కాగా, మరొకటి గణేష్ దేవస్థానం. అద్భుత శిల్పకళారీతులకు ఆలవాలంగా ఉన్న... 7వ శతాబ్దానికి చెందిన దేవాలయాలు ఇవి. ప్రఖ్యాతి గాంచిన ఎన్నో శిల్పరీతులకు పెట్టింది పేరు. పర్వత పాదాల వద్ద ఉన్న వినాయకుడి దేవస్థానం, అలాగే పర్వత శిఖరం వద్ద ఉన్న అతిపెద్ద శ్రీ తాయుమాన స్వామి దేవాలయాల్లోకి హిందూయేతరులను అనుమతించరు. పర్యాటకుల సందర్శనార్థం ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ఆలయాలను తెరిచి ఉంచుతారు.

**వినాయక దేవస్థానం...** లంకాధీశుడైన రావణుడి అనుంగు సోదరుడైన విభీషణడు... అపహరణకు గురైన సీతాదేవిని రక్షించేందుకు రాముడి పక్షాన చేరి తన సహాయ సహకారాలను అందిస్తాడు. తరువాత యుద్ధంలో రావణుడి ఓడించిన రాముడు తన ధర్మపత్ని సీతను కాపాడుకు ంటాడు. ఈ నేపథ్యంలో తనకు సహాయాన్ని అందించిన విభీషణుడికి ఏదైనా బహుమతి ఇవ్వాలనే ఉద్దేశంతో రాముడు... విష్ణుమూర్తి అవతారమైన రంగనా థస్వామి విగ్రహాన్ని ఇస్తాడు. అయితే ఇది గమనించిన దేవతలు... ఒక అసురుడు విష్ణుమూర్తి అవతారమైన రంగనాథస్వామి విగ్రహాన్ని తన రాజ్యానికి తీసు కెళ్ళడాన్ని సహించలేక పోతారు. దాంతో, దేవతలు ఎలాగైనా విభీషణుడు ఆ విగ్ర హాన్ని తీసుకెళ్ళకుండా ఆపాలని నిశ్చయించుకొని విఘ్న నాయకుడైన వినాయకుడి సహాయం కోరుతారు. అప్పుడు వినాయకుడు వారి కోరికను మన్నిస్తాడు. రాముడు ప్రసా దించిన విగ్రహాన్ని తీసుకొని లంకకు బయలుదేరిన విభీష ణుడు కావేరీ నది మీదుగా వెళ్తూ... ఆ నదిలో స్నానం చేయాలని భావిస్తాడు. ఆ సమయంలో ఆ విగ్రహాన్ని ఎవరికైనా ఇవ్వాలనుకుంటాడు. ఎందుకంటే, ఒకసారి ఆ విగ్రహాన్ని నేలపైన పెడితే మళ్లీ తీయడం అసంభవం. దాంతో ఏం చేయాలి? అని మదనపడుతున్న సమయంలో అక్కడే పశువులను కాస్తున్న బాలుడిలా మారువేషంలో ఉన్న వినాయకుడి చేతికి ఆ విగ్రహాన్ని అందించి... విభీషణుడు స్నానానికి ఉపక్రమిస్తాడు. విభీషణుడు నదిలో మునగగానే మారువేషంలో ఉన్న వినాయకుడు ఆ విగ్రహాన్ని కావేరీ నది తీరంలో ఉన్న ఇసుకపై పెడతాడు (ఆ విగ్రహం పెట్టిన చోటే... నేడు ప్రపంచంలోనే అతిపెద్ద దేవాలయంగా విరాజిల్లుతున్న రంగనాథస్వామి దేవాలయం). ఇది గమనిం చిన విభీషణుడు పశులకాపరిని తరుముతూ వెంబడిస్తాడు. దీంతో ఆ బాలుడు పక్కనే ఉన్న కొండపైకి చకచకా ఎక్కేస్తాడు. విభీషణుడు కూడా ఆ కొండపైకి ఎక్కి ఆ బాలుడి నుదిటిపై ముష్టిఘాతం కురిపిస్తాడు. అప్పుడు మారువేష ంలో ఉన్న ఆ బాలుడు వినాయకుడిగా మారిపోతాడు. అప్పుడు తన తప్పును తెలుసుకొని వినాయకుడిని క్షమాపణ వేడు కుంటాడు విభీషణుడు. ప్రసన్నుడైన విఘ్నరాజు విభీషణుడి దీవించి లంకకు పంపిస్తాడు. వినాయకుడు ఎక్కిన ఆ కొండనే ఈ రాక్‌ఫోర్ట్ టెంపుల్. అక్కడ వెలిసిన వినాయకుడి దేవస్థానమే ఉచ్చి పిల్లయార్ దేవాలయం.

> **వినాయక దేవస్థానం...**
> లంకాధీశుడైన రావణుడి అనుంగు సోదరుడైన విభీషణడు... అపహరణకు గురైన సీతాదేవిని రక్షించేందుకు రాముడి పక్షాన చేరి తన సహాయ సహకారాలను అందిస్తాడు. తరువాత యుద్ధంలో రావణుడి ఓడించిన రాముడు తన ధర్మపత్ని సీతను కాపాడుకు ంటాడు. ఈ నేపథ్యంలో తనకు సహాయాన్ని అందించిన విభీషణుడికి ఏదైనా బహుమతి ఇవ్వాలనే ఉద్దేశంతో రాముడు... విష్ణుమూర్తి అవతారమైన రంగనా థస్వామి విగ్రహాన్ని ఇస్తాడు.

**తాయుమనస్వామి...** వినాయుడి దేవస్థానానికి ఉన్నట్టే, ఈ గుడికి కూడా పురాతన గాథ ప్రచారంలో ఉంది. ఒకనాడు శివభక్తురాలైన రత్నవతి అనే ఆవిడ పురిటినొప్పులతో బాధపడుతూ తన తల్లి రాకకోసం ఎదురుచూస్తుంది. ఎంతసేపటికీ తన తల్లి రాకపోవడంతో... నన్ను ఎలాగైనా రక్షించు స్వామీ అని శివుడిని వేడుకుంటుంది. అప్పుడు శివుడే స్వయంగా రత్నవతి తల్లి రూపంలో వచ్చి పురుడు పోస్తాడు. అప్పటినుండి ఆయనకు తాయుమనస్వామి అనే పేరు స్థిరపడిపోయింది (తాయుం – అన – స్వామి అంటే... తల్లి రూపంలో వచ్చిన భగవంతుడు అని అర్థం). అప్పటినుండి ఈ దేవాలయానికి తాయుమనస్వామి దేవాలయం అనే పేరు సార్థకమైంది. పర్వతపాద ప్రాంతం నుండి సుమారు రెండు వందల అడుగుల ఎత్తులో ఉన్న ఈ దేవాలయం ఎంతో అందంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. దేవాయం పైకప్పుపై ఉన్న పెయింటింగ్స్ సందర్శకులను మైమరపిస్తాయి. ఈ ఆలయ నిర్మాణం ఆనాటి పల్లవుల శిల్పకళా నైపుణ్యానికి అద్దం పడతాయి. ఇక్కడ శివపార్వతులతో పాటు మహాలక్ష్మి విగ్రహం కూడా ఉండడం విశేషం.

---




